## ఘనంగా భూమానంద ఆశ్రమం వద్ద శ్రీ దుర్గా మాత ప్రతిష్ట ప్రత్యేక పూజలు

- ప్రముఖ వాస్తు పండిట్ డాక్టర్ ధనుంజయ స్వామి



**మడకశిర, అక్టోబర్ 21,మనంన్యూస్:** మడకశిరపట్టణసమీపంలోని పెనుకొండ రోడ్డులో గల భూమానంద ఆశ్రమం వద్ద శ్రీ దుర్గామాత ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు భూమానంద ఆశ్రమం పిఠాదిపతి, ప్రముఖ వాస్తు పండిట్ డాక్టర్ ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ శరన్నవ రాత్రుల్లో భాగంగా, దసరా సందర్భంగా శ్రీ దుర్గామాత వారి ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ సందర్భంగా రాత్రి సాసులచిన్నమ్మ కథపఠనం, భారతనాట్యంతదితరులు సంస్కృతిక కార్యక్ర మాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు. భక్తులకు అన్న దానం చేపట్టారు. ఇకనుండి ప్రతి ఏటా ఆశ్రమం వద్ద శరన్నవ రాత్రుల్లో భాగంగా శ్రీ దుర్గాష్టమి మహోత్సవాల్లో భాగంగా దసరా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు ధనుంజయ స్వామి వెల్లడించారు.

## మడకశిర నగర పంచాయతీ ఎన్నికలో బరిలో నిలిచిన 5 మంది చైర్మన్ అభ్యర్థులు

- కాంగ్రెస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ కూటమి జనసేన 2స్వతంత్ర అభ్యర్థులు - కమిషనర్ మురళిధర్



**మడకశిర, అక్టోబర్ 21,మనంన్యూస్:** ఇదే నెల 28న జరగనున్న మడకశిర నగర పంచాయతీ ఎన్నికల్లో భాగంగా వివిధ పార్టీలకు చెందిన మొత్తం 14మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన విషయం తెల్సిందే. బుధవారం అభ్యర్థుల విత్డ్రా ముగియడంతో చైర్మన్ స్థానం నకు 5మంది అభ్యర్థులు మాత్రమే బరిలో నిలిచినట్లు కమిషర్ మురళీదర్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో అయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వై. ఓంకుమార్, జనసేన పార్టీ(కూటమి) అభ్యర్థిగా శ్రీమతి జి. రాధ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సురంగాల నాగరాజు,స్వాతంత్ర పార్టీ అభ్యర్థిగా సురంగాల ఈశ్వరప్పవారి శ్రీనివాసులు,స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా బి. సాయినాథ్ లు ఎన్నికల పోటీలో నిలిచారని కమిషనర్ మురళీదర్ తెలిపారు. అదేవిదంగా 23వార్డులకు గాను 7వ వార్డు స్థానం టిడిపి అభ్యర్థి ఏకగ్రీవం కావడంతో ఇక 22వార్డులలో కూడా అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని కమిషనర్ వివరించారు.

## నేడు అమరాపురం శ్రీ చోళమాంభ దేవి హుండీ లెక్కింపు

- దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ శివకుమార్ గౌడ్





**అమరాపురం, అక్టోబర్ 21,మనంన్యూస్:** నేడు గురువారం మండల కేంద్రమైన అమరాపురం గ్రామ దేవత శ్రీ చోళమాంభ దేవి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎఎం శివకుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు గురువారం ఉదయం 11గంటలకు దేవాలయం ప్రాంగణంలో జరిగే అమ్మవారి హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆలయాకమిటి యజమానులు, గౌడరు, గొంచికారరు, శానుబోగరు కైవాడస్తులు, గ్రామాల పెద్దలు, భక్తులు తప్పక హాజరు కావాల్సిందిగా శివకుమార్ గౌడ కోరారు.

## కూటమి అభ్యర్థులకు బి-ఫారాలు అందజేసిన చిలకం మధుసూదన్ రెడ్డి

- ధర్మవరం పట్టణంలోని 10 వార్డుల్లో కూటమి అభ్యర్థులుగా జనసేన నేతలు







**ధర్మవరం అక్టోబర్ 21 మనంన్యూస్ :**
ధర్మవరం: పట్టణంలో కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసిన 10 మంది కూటమి అభ్యర్థులకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి బుధవారం బి-ఫారాలను అందజేశారు. బి-ఫారాలు అందుకున్న వారిలో 5వ వార్డు నుంచి రాళ్లపల్లి బాబు, 11వ వార్డు నుంచి అడ్డగిరి శ్యామ్ కుమార్, 12వ వార్డు నుంచి కొండ దుర్గమ్మ, 15వ వార్డు నుంచి ఎంగలశెట్టి విజయలక్ష్మి, 18వ వార్డు నుంచి జుటూరు వెంకటేష్, 25వ వార్డు నుంచి లింగాల లక్ష్మీ సుధా, 33వ వార్డు నుంచి సరితాల ఆశా భి, 34వ వార్డు నుంచి కణం జయమ్మ, 39వ వార్డు నుంచి కోటిరెడ్డి రాజారెడ్డి, 44వ వార్డు నుంచి బి. వెంకటరాముడు ఉన్నారు. వీరంతా కూటమి తరఫున కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేయను న్నారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో సమష్టిగా పనిచేయాలని అభ్యర్థులకు సూచించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు,కూటమిప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని ఆయన కోరారు.





## మరుట్ల ఎంపీటీసీ అభ్యర్థిగా ఎరుకల వెంకటేష్ గ్రీన్ సిగ్నల్

- మరుట్ల ఎంపీటీసీ స్థానం మండల వ్యాప్తంగా రసవత్తర పోరు ఖాయం అంటున్న మండల ప్రజలు



**కూడేరు అక్టోబర్ 21 (మనంన్యూస్) :**

మండల పరిధిలోని స్థానిక మరుట్ల ఎంపీటీసీ స్థానానికి వైఎస్ఆర్సిపి తరఫున జరుగుతున్న అభ్యర్థుల ఎంపికలో భాగంగామరుట్ల వైసిపి ఎంపీటీసీ అభ్యర్థిగా ఎరుకల వెంకటేష్ వైపు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది ఇందులో భాగంగా ఈ పోటీతో స్థానిక ఎన్నికల సమరం రసవత్తరంగా మారింది. స్థానిక రాజకీయ విశ్లేషకులు మరియు క్షేత్రస్థాయి నివేదికల ప్రకారం, ఈ నియో జకవర్గంలో ఎరుకల వెంకటేష్ ప్రచారం వేగంగా దూసుకుపోతోంది.

మరుట్లలో హోరాహోరీ పోరు...స్థానిక వర్గాల కథనాల ప్రకారం, మరుట్ల ఎంపీటీసీ స్థానానికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసిపి) అభ్యర్థిగా బరిలోకి దిగిన ఎరుకల వెంకటేష్ పట్ల నియోజకవర్గ ప్రజల్లో సానుకూల వాతావరణం కనిపిస్తోంది. పార్టీ శ్రేణులు మరియు ప్రచార వర్గాల సమాచారం ప్రకారం, ఆయన క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుంటున్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

గెలుపు అవకాశాలపై విశ్లేషణలు... వైసిపి మద్దతుదారులు స్థానిక నివేదికల ప్రకారం, పార్టీ సంక్షేమకార్యక్రమాలు ఎరుకల వెంకటేష్కు ఉన్న వ్యక్తిగత ప్రజాదరణ ఈ ఎన్నికల్లో ఆయనకు కలిసివచ్చే ప్రధాన అంశాలుగా మారే అవకాశం ఉంది. నియోజకవర్గంలో ఆయన చేసిన సామాజిక కార్యక్రమాలుప్రజలతో ఉన్నఅనుబంధం కారణం గా ఈ రసవత్తర పోరులో ఆయనకే గెలుపు అవకా శాలు ఎక్కువగా ఉన్నట్లు స్థానిక రాజకీయ సమీ కరణాలు సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ప్రత్యర్థి పార్టీల వ్యూహాలు మరియు స్థానిక సమీకరణాల నేపథ్యంలోఈ ఎన్నికలపోరుఅత్యంత ఆసక్తికరంగా మారనుందనివిశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు

## ఇప్పేరు సమరానికి 'బోయ వనజాక్షి' సిద్ధం..

వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా ఖరారు.. గ్రామంలో జోష్!



**కూడేరు అక్టోబర్ 21 (మనంన్యూస్):**
స్థానిక సంస్థల ఎన్నికల సమరం ముంచుకొస్తున్న వేళ ఇప్పేరు గ్రామ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రతిష్టాత్మకమైన ఇప్పేరు గ్రామ ఎంపీటీసీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అభ్యర్థిగా బోయ వనజాక్షి పేరు ఖరారు కావడంతో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. సామాజిక సమీకరణాలు, ప్రజాదరణే ప్రాతిపదికగా వైఎస్సార్‌సీపీఅధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లురాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న వనజాక్షి... మండల వ్యాప్తంగా క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా వైసీపీ వ్యూహాలు రచిస్తుండగా, ఇప్పేరు స్థానాన్ని అత్యంత భారీ మెజారిటీతో కైవసం చేసుకునే ందుకు బోయ వనజాక్షి రంగంలోకి దిగారు. పార్టీ అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గ్రామాభివృద్ధే ఏకైక అజెండాగా ఆమె ముందుకు సాగుతున్నారు. అభ్యర్థిత్వం ఖరారైన వెంటనే ఆమె గ్రామంలో విస్తృత ప్రచారం, ప్రజా సంప్రదింపులు ప్రారంభించారు. వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు, గ్రామానికి చేకూరిన లబ్ధిని ఇంటింటికీ వివరిస్తూ ఓటర్ల ఆశీస్సులు కోరుతున్నారు.

గ్రామంలో వెల్లువెత్తిన హర్షాతిరేకాలు...
స్థానిక ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉండే బోయ వనజాక్షికి టికెట్ దక్కడంపై ఇప్పేరు గ్రామ ప్రజలు,వైసీపీనాయకులు,కార్యకర్తలు సోషల్ మీడి యావేదికగాప్రత్యక్షంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహిళా సాధికారతకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వనజాక్షి అభ్యర్థిత్వం ఒక నిదర్శనమని పార్టీ శ్రేణులు కొనియాడుతున్నాయి.

గెలుపే లక్ష్యంగా వ్యూహాలు:ఎన్నికల బరిలో ప్రత్యర్థులకు గట్టి పోటీనిస్తూ, ఇప్పేరులో వైసీపీ జెండాను ఎగరేయడమే లక్ష్యంగా ప్రచార పర్వాన్ని ముమ్మరంచేశారు. సామాన్యులసమస్యలపై స్పందిం చే గుణం, అందరినీ కలుపుకుపోయే తత్వం వనజాక్షికి కలిసివచ్చే ప్రధానాంశాలని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పేరు ఎంపీటీసీ పోరులో బోయ వనజాక్షి ఏకపక్ష విజయం సాధించడం ఖాయమని స్థానిక వైసీపీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లతో రాజకీయ వేడి

■ కూటమి అభ్యర్థుల ఎంపికపై పార్టీల్లో కసరత్తు ■ ధర్మవరం మండలంలో 34,780 మంది ఓటర్లు.. 45 పోలింగ్ కేంద్రాల గుర్తింపు



**ధర్మవరం అక్టోబర్ 21 మనంన్యూస్ :** మండల, జిల్లా పరిషత్ ఎన్నికల రిజర్వేషన్లు రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ రేపుతున్నాయి. ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాల కేటాయింపుతో ఆయా పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించారు. కూటమిలో ఏ స్థానాన్ని ఏ పార్టీకి కేటాయించాలనే అంశంపై నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు తమకు అనుకూలమైన స్థానాలు దక్కేలా ముఖ్య నాయకుల వద్ద ప్రయత్నాలు చేస్తున్నాయి. ధర్మవరం, బత్తలపల్లి మండలాల ఎంపీపీ



స్థానాలను జనరల్ కేటగిరీకి, ముదిగుబ్బను ఎస్టీకి, తాడిమర్రిని జనరల్ మహిళకు కేటాయించారు. జడ్పీటీసీ స్థానాల విషయానికొస్తే ధర్మవరం, బత్తలపల్లిని జనరల్ మహిళలకు, తాడిమర్రి, ముదిగుబ్బను జనరల్ కేటగిరీకి కేటాయించనున్నారు. ఈ రిజర్వేషన్ల నేపథ్యంలో ఆయా స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. మండలంలో 34,780 మంది ఓటర్లు....సర్పంచి ఎన్నికల నేపథ్యంలో ధర్మవరం మండలంలోని 20 గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాను ఎంపీడీవో వెంకటేష్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. మండలవ్యాప్తంగా 34,780 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో బీసీలు 16,934 మంది, ఓసీలు 9,832 మంది, ఎస్సీలు 5,036 మంది, ఎస్టీలు 2,978 మంది ఉన్నట్లు వివరించారు. పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలు : గ్రామ పంచాయతీ। ఓటర్లు సీసీకొత్తకోట। 1,186 చిగిచెర్ల। 1,337 చింతలపల్లి। 1,424 దర్శినమల। 1,731 ధర్మపురి। 1,464 ఏలుకుంట్ల। 1,524 గొట్లూరు। 3,889 కుణతూరు। 2,151 మల్లకాల్వ। 2,611 నేల। 2,611 పోతులనాగేపల్లి। 1,386 రావులచెరువు।2,630రేగాటిపల్లి। 1,927 సుబ్బారావుపేట। 530 తుమ్మల। 1,155 ఉప్పునేసినపల్లి। 1,138 వెంకటతిమ్మాపురం। 1,104 నేలకోట



తండా। 594 మల్కాపురం। 3,219 అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో కలిపి 45 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో సగటున 773 మంది ఓటర్లు ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. బుధవారంమండలపరిషత్‌కార్యాలయం వద్ద ఎలాంటి అవంతినే సంఘటనలు చోటు చేసుకోకుండా టూ టౌన్ సీఐ జయ నాయక్, రూరల్ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వైకాపా, తెలుగుదేశం పార్టీ నాయకులు తమ అభ్యర్థులను నామినేషన్ వేయించారు.



# ఎంపీపీ పీఠంపై కన్ను.. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు బరిలోకి...!

– ఎంపీటీసీ నామినేషన్లతో ధర్మవరం రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం

**ధర్మవరం అక్టోబర్ 21 మనం న్యూస్ :** ధర్మవరం మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయా? మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి కుటుంబం నుంచి ఇద్దరు ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఎంపీపీ స్థానం జనరల్ కేటగిరీకి రిజర్వు కావడం, కుణుతూరు ఎంపీటీసీ స్థానానికి ఓసీ మహిళ రిజర్వేషన్ ఉండటంతో ఈ కుటుంబం నుంచి నామినేషన్లు దాఖలైనట్లు తెలుస్తోంది.

**ఎంపీపీ పీఠమే లక్ష్యమా..?**

ధర్మవరం ఎంపీపీ స్థానం జనరల్‌కు కేటాయించడంతోఈపదవినిదక్కించుకునేందుకు పలువురు నాయకులువ్యూహాలురచిస్తున్నట్లు రాజ కీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో సుధాకర్‌రెడ్డి కుటుంబానికి చెందిన ఇద్దరు ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు వేయడంప్రాధాన్యం సంతరించుకుంది. కుణుతూరు ఎంపీటీసీ స్థానం ఓసీ మహిళకు రిజర్వుకావడంతో ఆ కుటుంబం నుంచి మహిళాఅభ్యర్థిబరిలోకిదిగినట్లు సమాచారం.

నామినేషన్లతో రాజకీయ చర్చ...ఎంపీపీ పీఠాన్ని దక్కించుకోవాలంటే మండల పరిధిలో తగిన సంఖ్యలో ఎంపీటీసీ స్థానాలను గెలుచుకోవడం కీలకం. ఈ నేపథ్యంలో ఒకే కుటుంబం నుంచి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం వెనుక



రాజకీయ వ్యూహంఉందా? అనే చర్చ మొదలైంది. నామినేషన్ల సరళిని పరిశీలిస్తే ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు సుధాకర్‌రెడ్డి కుటుంబం ప్రయత్నాలుచేస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే,ఈనామినేషన్ల వెనుక ఉన్న అసలు రాజకీయవ్యూహం, అభ్యర్థుల గెలుపు అవకాశాలు, ఇతరపార్టీలఎత్తుగడలుఎన్నికలప్రచారం ముందుకు సాగేకొద్దీ స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

■ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వొద్దు ■ పోలీసు అధికారులకు ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశం




**ధర్మవరం అక్టోబర్ 21 మనంన్యూస్ :** జెడ్పీటీసీ,ఎంపీటీసీఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. అక్టోబరు 21 నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల నేపథ్యంలో ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని తాడిమర్రి, బత్తలపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి (సీకేపల్లి), కనగానపల్లి మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు విధుల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. నామినేషన్ల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులు,





ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా చూడాలని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్, డీఎస్పీలు రత్నాకర్ రాజు, శ్రీనివాసులు, సీఐలు ప్రభాకర్, మహమ్మద్ అలీ, ఇస్మాయిల్, లింగన్న, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నీలకంఠపురంలో అత్యంత వైభవంగా విజయదశమి వేడుకలు

– ఎద్దులబండిలో జంబూసవారీగా డాక్టర్ రఘువీరారెడ్డి





**మడకశిర, అక్టోబర్ 21,మనంన్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రంగా దినదిన అభివృద్ధి చెందుతున్న నీలకంఠా పురంలో అత్యంత వైభవపేతంగా దసరా వేడుకల్లో భాగంగా విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, నీలకంఠా పురం దేవస్థానములు కమిటీచైర్మన్ డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి వారి కుటుంబం అధ్వర్యంలో కన్నుల పండువగా దసరామహోత్సవాలను నిర్వహించారు. సంప్రదాయాన్ని ఉట్టిప రుస్తూ రఘువీరారెడ్డి తమ ఎడ్లబండిపై నివాసం నుండి ఆలయం వరకు రఘువీరారెడ్డి జంబూ సవారీగా గ్రామోత్సవం చేపట్టారు.నీలకంఠ పురం దేవస్థానములలో భక్తిశ్రద్ధలతో శమీ పూజలు జరిపి ఆకాశంలోకి బాణం వదిలివిజయదశమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.దసరా ఉత్సవాల్లోచుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ తరపున 5 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు..



**గుడిబండ అక్టోబర్ 21 (మనంన్యూస్):** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నుంచి ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు చేపట్టారు. మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ తరపున 5 ఎంపీటీసీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలోని మందలపల్లి నుంచి సనావుల్లా ,గుణేమోరు భాగల్, ముబారక్ భాషా ముత్తుకూరు, గిరిజమ్మ గుడిబండ, ఎంపీటీసీ 1 నుంచి లక్ష్మీదేవి కొంకల్లు, నుంచి మహాలింగప్ప కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి జయ కుమార్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గుడిబండ ఎస్సై రమేష్ బాబు తన సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# ఉదుగూరు శ్రీ కెంచమంభ దేవికి విశేష అలంకరణ ప్రత్యేక పూజలు

– దేవస్థానం పట్టం పూజారప్ప సిద్దేశ్వరప్ప



**అమరాపురం, అక్టోబర్ 21,మనంన్యూస్:** అమరాపురం మండలం, ఉదుగూరు గ్రామంలో వెలసిన శ్రీ కెంచమాంభ దేవీకి విశేష అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం పట్టం పూజారప్ప సిద్దేశ్వరప్ప స్వామి తెలిపారు. శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మ వారికి గత తొమ్మిది రోజులుగా వివిధ పూజలు నిర్వహించారు. ఆయుధ పూజా సందర్భంగా మంగళవారం రాత్రి అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. దసరా ఉత్సవ వేడుకల్లో భాగంగా ఆఖరి రోజైన బుధవారం జంబూసవారీలో భాగంగా అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకిలో కూర్చుండ బెట్టి దేవాలయం నుండి భక్తి శ్రద్దలతో,మేళా తాళాలతో పుర వీదులు గుండా ఊరేగింపుగా గ్రామ చివరలోని పాదకట్ట వద్ద అమ్మవారిని పట్టం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం వితరణ చేసారు. సెమీ వృక్షం(జంబూ)కు పూజలు జరిపి బాణం సంధించి దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు, ఉదుగూరు కెంచమాంభ దేవిగుడికి సంబందించినయజమానులు, కైవాడస్తులు, అమ్మ వారి ఉత్సవకమిటీ సభ్యులుసోమేనళ్ళి గోత్రంనాకుసంబందించిన అక్కా చెల్లెమ్మలు, అన్నదమ్ములు, నెంటరు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

– అర్బన్ సీఐ శివరాముడు



**మడకశిర, అక్టోబర్ 21,మనంన్యూస్:** మడకశిరలో స్థానిక అర్బన్ సీఐ జి. శివరాముడు ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపంనకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపంనకు పోలీసులు సెల్యూట్ చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ శివరాముడు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యశాలులైన అమరవీరుల పోలీసుల పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆయన ప్రార్థించి కోరుకున్నారు. అమరవీరులు పోలీసుల ఆశయాల సాధనకోసం మనమందరం తమ వంతు బాధ్యతగా పాటుపడుదామని అర్బన్ సీఐ శివరాముడు కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పోలీసుస్టేషన్ ఎస్ఐ కృష్ణారెడ్డి, ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్ళు, పోలీసు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.



# నామినేషన్లకు అడ్డంకులా..? బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**టీడీపీ నాయకుల తీరుపై ఉషశ్రీ చరణ్ ఫిర్యాదు**

**పెనుకొండ, రాప్తాడు, ధర్మవరం ఘటనలపై జిల్లా అదనపు ఎస్పీకి వినతి**

**పుట్టపర్తి, అక్టోబర్ 21, మనంన్యూస్ :** ఎన్నికల బరిలో అభ్యర్థులకు అడ్డంకులు సృష్టిస్తే సహించేది లేదని, నామినేషన్ ప్రక్రియకు విఘాతం కలిగించే వారిపై కఠినచర్యలుతీసుకోవాలని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కోరారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుకొండ, రాప్తాడు,ధర్మవరంనియోజకవర్గాల్లో ఎంపీటీసీఅభ్యర్థుల నామినేషన్ పత్రాలను కొందరు టీడీపీ నాయకులు లాక్కొని చించివేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ ఘటనలపై జిల్లా అదనపు ఎస్పీని కలిసి వివరించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నామినేషన్లు దాఖలుచేసేందుకువచ్చే అభ్యర్థులను ఎవరూ అడ్డుకోకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఉషశ్రీచరణ్ కోరారు. ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి బెదిరింపులు, అవాంతరాలకు తావులేకుండా చూడాలని విజ్ఞప్తిచేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె కోరారు




# గుడిబండ మండలం టిడిపి జడ్పీటీసీ అభ్యర్థిగా లక్ష్మీదేవమ్మ



**మడకశిర, అక్టోబర్ 21,మనంన్యూస్:** నవంబర్ 03న జరగనున్న జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా గుడిబండ మండలం,కెఎన్ పల్లి గ్రామానికి చెందిన టిడిపి రైతు రాష్ట్ర అధికారప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ తల్లి శ్రీమతి లక్ష్మీదేవమ్మను ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది.తన తల్లీ గెలుపుకు తనయుడు కెఎన్ పల్లి సురేష్ గుడిబండ మండలంలో పంచాయతీలు వారీగా సుడిగాలి పర్యటన చేపట్టారు. టిడిపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నాయకులను,కార్యకర్తలను, ప్రజలనుకలుస్తూ జడ్పీటీసీఅభ్యర్థిశ్రీమతి జయ లక్ష్మమ్మను మంచి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిచడం విశేషం.

# మడకశిర టిడిపి జడ్పీటీసీ అభ్యర్థిగా గుండుమల చంద్రప్ప

– విజయం ఖాయం అంటున్న తెలుగు తమ్ముళ్లు



**మడకశిర, అక్టోబర్ 21,మనంన్యూస్:** మడకశిర మండలం తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్పను ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. జడ్పీటీసీ అభ్యర్థిగా కగుండుమల చంద్రప్పను పార్టీ అధిష్టానం ఎంపిక చేయడంతో తెలుగు తమ్ముళ్ళ ఆనందానికి అవదులే లేక పోవడం విశేషం. 21నుండి స్థానిక సంస్థలకు ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు ప్రారంభం కావడంతో మండలంలో ఒక్కసారిగా రాజకీయ వేడి పుంజుకుంది.మాజీ సర్పంచ్‌గా సమాజ సేవకుడుగా అందరివాడుగా పేరు గాంచిన గుండుమల చంద్రప్ప మడకశిర జడ్పీటీసీ అభ్యర్థిగా అతని విజయం ఖాయమని ప్రచారం జోరందుకోవడం విశేషం

# జనసేనలోకి రాళ్లపల్లి బాబు.. రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం!

- టీడీపీలో కొనసాగుతూనే జనసేనలోకి అడుగులు.. తెర వెనుక వ్యూహాలపై ప్రజల్లో ఆసక్తికర చర్చ
- రాజకీయ పరిణామాలపై ఆసక్తి రేకెత్తిస్తున్న చేరిక

**ధర్మవరం అక్టోబర్ 21 మనం న్యూస్ :** పవన్‌కల్యాణ్‌సిద్ధాంతాలు, జనసేన పార్టీ విధానాల పట్ల ఆకర్షితుడై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రాళ్లపల్లి బాబు జనసేన పార్టీలో చేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలుగు దేశం పార్టీలో కొనసాగుతున్న రాళ్లపల్లి బాబు జనసేనలో చేరడం అనూహ్య పరిణామంగా పలువురు భావిస్తున్నారు. ఈ రాజకీయ అడుగు వెనుక ఉన్న కారణాలేమిటన్న అంశంపై ప్రజల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

ఒకే కుటుంబంలో భిన్న రాజకీయ దారులు! రాళ్లపల్లి బాబు జనసేనలో చేరగా, ఆయన సోదరుడు రాళ్లపల్లి షరీఫ్ మాత్రం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతుండటం రాజకీయంగా ఆసక్తిని కలిగిస్తోంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వేర్వేరు పార్టీల్లో కొనసాగు తుండటంతో ఈ పరిణామం వెనుక ఏదైనా రాజకీయ వ్యూహం ఉందా? లేక వ్యక్తిగత రాజకీయ నిర్ణయమా?అన్నప్రశ్నలువినిపిస్తున్నాయి. అంతర్యంపై ఊహాగానాలు.. స్పష్టత కోసం ఎదురుచూపులు... రాళ్లపల్లి బాబు జనసేనలో చేరడం వెనుక రాజకీయ భవిష్యత్తుపై అంచనాలున్నాయా? స్థానికంగా పార్టీ బలోపేతమే లక్ష్యమా? లేక పవన్ కల్యాణ్ సిద్ధాంతాల పట్ల ఆకర్షణతోనే ఈ నిర్ణయం తీసుకున్నారా? అన్న అంశాలపై చర్చ జరుగుతోంది. అయితే,ఈప్రశ్నలకు సంబంధించి సంబంధిత వ్యక్తుల నుంచి స్పష్టమైన వివరణ వెలువడాల్సి ఉంది. ప్రస్తుతానికి వినిపిస్తున్నవి ప్రజల్లో సాగుతున్న చర్చలు, రాజకీయ వర్గాల అంచనాలు మాత్రమే. మారనున్నస్థానిక రాజకీయ సమీకరణాలా? రాళ్లపల్లి బాబు చేరికతో జనసేనకు స్థానికంగా ఎలాంటి ప్రయోజనం చేకూరనుంది?



తెలుగుదేశం పార్టీపై దీని ప్రభావం ఏ మేరకు ఉండనుంది? కుటుంబంలో కొనసాగుతున్న భిన్న రాజకీయ అనుబంధాలు భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయి? అన్నది వేచి చూడాల్సిందే. రాబోయే రోజుల్లో ఈ చేరికకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడైతే స్థానిక రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న మార్పులపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# బీ-ఫారాలు అందజేసిన జిల్లా అధ్యక్షుడు జి.ఎం. శేఖర్, హరీష్ బాబు



**ధర్మవరం, అక్టోబరు 21, మనంన్యూస్ :** ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున పది వార్డుల్లో కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు బుధవారం బీ-ఫారాలు అందజేశారు. ధర్మవరంలోని ఎన్డీఏ కార్యాలయంలోజరిగిన కార్యక్రమంలో బీజేపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు జి.ఎం. శేఖర్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య,కుటుంబసంక్షేమ, వైద్య విద్య శాఖామంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు అభ్యర్థులకు బీ-ఫారాలను పంపిణీ చేశారు. ధర్మవరం మున్సిపాలిటీలోని 1, 6, 9, 11, 16, 19, 21, 35, 43, 46 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు నాయకులు తెలిపారు. పార్టీ అధికారిక అభ్యర్థులుగా నామినేషన్ల ప్రక్రియను కొనసాగించేందుకు బీ-ఫారాలు కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, ప్రజల మద్దతుతో విజయం సాధించేందుకు అభ్యర్థులు కృషి చేయాలని సూచించారు.ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని నాయకులు తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పరస్పరసహకారంతోపనిచేస్తూ అభ్యర్థులవిజయానికికృషి చేయాలని పిలుపు నిచ్చారు. పట్టణ ప్రజల సమస్యలను తెలుసుకుం టూ, మౌలికసదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలఅమలు,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల విశ్వా సాన్ని పొందుతూధర్మవరంపట్టణఅభివృద్ధికి కట్టు బడిపని చేయాలనిఅభ్యర్థులకునాయకులు సూచిం చారు. అనంతరంబీ-ఫారాలు అందుకున్నఅభ్యర్థులు వాటిని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.



# రాప్తాడులో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

**- ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**



**అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 21 : మనం న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జెడ్పిటిసి / ఎంపిటిసి ఎన్నికలు – 2026 కు సంబంధించి రాప్తాడు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకటన, నోటీస్ బోర్డు ఏర్పాటు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సమస్యలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమయానికి ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను ఎప్పటికప్పుడు నమోదు చేయించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి భద్రత సమస్యలు రాకుండా చూడాలన్నారు. నామినేషన్ల చివరి రోజు చివరి సమయంలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆర్ఓ, పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎడిఏ మరియు ఎన్నికల అధికారి రవి, తహసీల్దార్ చెన్నకేశవులు, ఎన్నికల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# నామినేషన్ల నేపథ్యంలో పోలీసుల కవాతు

**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 21:** ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో పటిష్టమైన భద్రతా చర్యలలో భాగంగా పోలీసుల కవాతు నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో భద్రతాపరమైన చర్యలు చేపట్టినట్లు హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ తెలిపారు. ఈ నేపథ్యంలో హిందూపురం రూరల్ సర్కిల్ పరిధిలోని చిలమత్తూరు పట్టణంలో సీఐ ఆధ్వర్యంలో చిలమత్తూరు ఎస్ఐ శ్రీధర్ ఆర్ఎస్ఐ ప్రసాద్, ఏఆర్ పోలీసు సిబ్బంది, సివిల్ పోలీసు సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. పట్టణంలో శాంతిభద్రతలను కాపాడటం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, నామినేషన్ల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా చూడటమే ఈ కవాతు ప్రధాన ఉద్దేశమన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.




# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

**- ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వొద్దు**
**- పోలీసు అధికారులకు ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశం**





**ధర్మవరం అక్టోబర్ 21 మనం న్యూస్:** జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. అక్టోబరు 21 నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల నేపథ్యంలో ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని తాడిమర్రి, బత్తలపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి (సీకేపల్లి), కనగానపల్లి మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు విధుల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. నామినేషన్ల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా చూడాలని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్, డీఎస్పీలు రత్నాకర్ రాజు, శ్రీనివాసులు, సీఐలు ప్రభాకర్, మహమ్మద్ అలీ, ఇస్మాయిల్, లింగన్న, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా కార్యాలయం ప్రారంభం



**కుందుర్పి అక్టోబర్ 21 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎపిఎస్ ఈఏ) అనంతపురం జిల్లా కార్యాలయాన్ని బుధవారం అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు, నల్లపల్లి, విజయ్ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన డిమాండ్ల సాధన, పదోన్నతులు, వేతన సవరణలు, కరువు భత్యం తదితర అంశాలపై ఉద్యోగుల తరఫున బలంగా పోరాడుతామని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కార్యాలయం ప్రారంభంతో జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యా యులు తమ సమస్యలను అసోసియేషన్ దృష్టికి తీసుకువచ్చేందుకు మరింత సౌకర్యవంతమైన వేదిక అందుబాటులోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం అసోసియేషన్ నాయకులు, ఆదిశేషయ్య, ఎస్ ఎల్ టి ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి, వేణు గోపాల్, ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎర్రిస్వామి, బీసీటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, శివమూర్తి, డి టి డబ్ల్యూ ఎ రాష్ట్ర అధ్యక్షులు ,నెట్టెం వెంకటేషులు, ఎ పి ఎస్ ఇ ఎ జిల్లా నాయకులు ,జోషి కుమార్,, ఎం ఐ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, రామన్న, ఎస్ కె యు ఇంజనీరింగ్ ఞ ఫార్మా ఎంప్లాయిస్ నాయకులు రవి మోహన్, మురళీ, దుర్గ ప్రసాద్, అహుడా ఇంజనీర్, కిరణ్ కుమార్, పీపుల్స్ హ్యూమన్ రైట్స్ నాయకులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో వైభవంగా అమ్మవారి నిమజ్జనోత్సవం

**- కాలభైరవస్వామి ఆలయంలో ముగిసిన శరన్నవరాత్రి వేడుకలు**
**- సంగమేశ్వరం నదిలో శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహ నిమజ్జనం**





**ధర్మవరంఅక్టోబర్ 21 మనం న్యూస్:** పట్టణంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలు బుధవారం అమ్మవారి విగ్రహ నిమజ్జనంతో అత్యంత వైభవంగా ముగిశాయి. స్థానిక స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో గత తొమ్మిది రోజులుగా జరిగిన దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు భక్తుల నుంచి విశేష పూజలందుకున్నారు. ఆలయ అర్చకులు ధనుంజయ ఆచారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని నిత్యం ప్రత్యేక అలంకారాలతో కొలువుదీర్చారు. ఇందులో భాగంగా నిర్వహించిన 'ధనలక్ష్మి అలంకారం' భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రతిరోజూ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం అమ్మవారి



విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 9 రోజుల పాటు ఆలయంలో పూజలందుకున్న అమ్మవారిని పురవీధుల మీదుగా ఊరేగింపుగా తరలించారు. అనంతరం సంగమేశ్వరం నది వద్దకు చేరుకుని, అక్కడ అమ్మవారికి ప్రత్యేక హారతులు, పూజలు సమర్పించి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు తమ కుటుంబాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ నిమజ్జన మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 21:** అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందూపురంలోని ఘన్ సర్కిల్ వద్ద ఉన్న పోలీస్ మార్టియర్స్ స్టాచ్యూ దగ్గర పోలీస్ అమరవీరులకు బుదవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, హిందూపురం రూరల్ సీఐ ఆంజనేయులు, రూరల్ ఎస్ఐ మునీర్ అహ్మద్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొని అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. దేశ రక్షణలో, శాంతిభద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా పోలీసులు స్మరించుకున్నారు.



# ఓబుల దేవర చెరువు 1 ఎంపీటీసీ అభ్యర్థిగా పిట్ట ఓబుల్ రెడ్డి నామినేషన్

**ఓబుల దేవర చెరువు, అక్టోబర్ 21 మనం న్యూస్:** ఓబుల దేవర చెరువు -1 ఎంపీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ (ఞా) తరఫున పిట్ట ఓబుల్ రెడ్డి బుధవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఎన్నికల కార్యాలయంలో ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఓడీసీ-1 పరిధిలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ నాయకుల సహకారంతో, కార్యకర్తల అండతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఓబుల్ రెడ్డికి మద్దతుగా నిలిచారు.



# గార్లదిన్నె మండలంలో నామినేషన్ల సందడి

**- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వేళ రాజకీయ హడావుడి**

**గార్లదిన్నె, అక్టోబర్ 21 మనంన్యూస్:** గార్లదిన్నె మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల నేపథ్యంలో రాజకీయ సందడి నెలకొంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతుండటంతో మండలంలో ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపిక, నామినేషన్ల దాఖలు తదితర అంశాలపై దృష్టి సారిస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. గార్లదిన్నెలో ఎస్సై గౌస్ మహమ్మద్ భాష ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియకు సహకరించాలని పోలీసులు అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. నామినేషన్ల ప్రక్రియతో మండలంలో స్థానిక ఎన్నికల సందడి మరింత పెరిగింది.





# పోలీసు అమరు వీరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుందాం... విధుల్లో పునరంకితమవుదాం

**- అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి , జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్త పిలుపు**
**- జిల్లా ప్రశాంతత, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల విధులు**
**- జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం**
**- స్మృతి పరేడ్ నిర్వహణ, పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించిన అధికారులు**

**అనంతపురం, అక్టోబర్ 21: మనం బ్యూరో**

సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముష , జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ ఐజిపి, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు.

**-- అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి ప్రసంగం :**

విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నాం. దేశ అంతర్గత భద్రతలో పోలీసులు పాత్ర కీలకమైనది. బాధ్యతాయుతమైనది. శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ ప్రశాంతత కోసం 24ఇ7 శ్రమిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లా పోలీసులు మరీ బ్యిజీ అయ్యారు. ఈ ఒకటిన్నర నెల కాలం పోలీసులకు సవాళ్లతో కూడిన విధులుంటాయి. ఎలాంటి కష్టతర పరిస్థితుల్లోనైనా పోలీసులు కచ్చితంగా శ్రమించి అంకితభావంతో పని చేస్తారని ఆశిస్తున్నాను. పోలీసు అమరుల కుటుంబాలకు పోలీసుశాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**-- జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రసంగం:**

1959 సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది మరణించారు. అప్పటి నుండి అమరులైన వారి జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు మరియు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోన్న విషయం మీకు వివరించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. జిల్లాలో కూడా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాము. ఈ వారోత్సవాలను ఈ ఏడాది అక్టోబర్ 21 ప్రారంభించి అక్టోబర్ 31 వరకు జరుపుకుంటాము. భావిభావి భారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించడం, విధి నిర్వహణలో పోలీసు వినియోగించే ఆయుధాలు, ఇతర సామగ్రి గురించి వారికి వివరించి ఆసక్తి పెంపొందిపచేస్తు...పోలీసు నిబద్ధత, కార్యదీక్షత పట్ల చైతన్యం చేస్తూ... పోలీసు అమరవీరుల స్ఫూర్తితో పోలీసు అమరవీరుల కుటుంబాల సంక్షేమాన్ని సమీక్షించి వారి శ్రేయస్సు గురించి కృషి చేస్తున్నాము. ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలను జిల్లా అంతటా చేపట్టడం జరుగుతుంది. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు దళాల పాత్ర చాలా కీలకమైనది. శాంతి భద్రతలు పరిరక్షించడం తో పాటు తీవ్రవాదం, ఉగ్రవాదం, మత ఛందస్సవాదులు, అసాంఘిక శక్తుల నుండి సామాన్య ప్రజలకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ప్రాణాలను త్యాగం చేస్తూనే ఉన్నారు. ప్రతి పోలీసు మన దేశానికి వెన్నెముక లాంటి వాడు. దేశ అంతర్గత శత్రువు, బహిరంగ శత్రువులు నుండి సామాన్య మానవులను కాపాడటంలో త్యాగాలకు సైతం సిద్ధం అవుతున్నారు. ప్రతి మనిషి తను పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ప్రతి కదలికలో అతనిని కాపాడుటకు పోలీసులు చేయు కృషి, త్యాగం స్పష్టంగా కనబడుతుంది. చిన్న చిన్న సమస్యల నుండి ప్రకృతి వైపరీత్యాల వరకు పోలీసు సేవలు తప్పనిసరి అవుతోంది. ఇప్పుడు ఎక్కడ చూసినా... అనగా బహిరంగ సభ కానీ, పరీక్షలు కానీ, ఎన్నికలు కానీ, ఏ ఇతర ర్యాలీలు తదితర సందర్భాలలో పోలీసుల సహకారం లేకుండా సాఫీగా నిర్వహించడం అసాధ్యంగా మారుతుంది. ఏ దేశమైనా, రాష్ట్రమైన ప్రశాంతంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. అభివృద్ధి జరగాలంటే సమాజం ప్రశాంతంగా ఉండాలి. సమాజం ప్రశాంతంగా ఉండాలంటే పోలీసు సేవలు తప్పనిసరి ఉండాలి. అందుకే పోలీసులు కూడా సమాజంలో భాగమని అందరూ భావించాలి. అంతేకాకుండా ప్రజలు కూడా పోలీసులకు సహకారాలు అందించాలి. చట్టవ్యతిరేక, అసాంఘిక, అరాచక శక్తులు నుండి



మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే తపనిసరిగా పోలీసులకు సహకరించాలి. దీంతో పాటు రక్తదానం, తదితర సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నాము.

విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేసి వారి ఆర్థిక, మానసిక పరిస్థితులను తెలుసుకుని పోలీసుశాఖ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేయనున్నాము.

ఇవే కాకుండా సాధారణ విధులలో భాగంగా జిల్లా ప్రజల ప్రశాంత జీవనం, శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తుంది. జిల్లా యంత్రాంగంతో కలిసి అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకుంటూ ముందుకెళ్తున్నాము. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేసి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నము. రోడ్డు భద్రతపై అవగాహన తీసుకొస్తున్నాము. మహిళల భద్రతను కీలకంగా భావించి ఆదిశగా పని చేస్తున్నాము. మహిళలపై జరిగే నేరాల కట్టడికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాము. మహిళా పోలీసు సిబ్బంది ద్వారా బాధిత మహిళలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాము. ఆపరేషన్ నైట్ సేఫ్టీ, శక్తి యాప్ లతో సేవలందిస్తున్నాము. మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్ట చర్యలు తీసుకున్నాము. ఎస్సీ , ఎస్టి వర్గాల సమస్యల పరిష్కారం కోసం త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నాం. ఫ్యాక్షన్ కట్టడి, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అడుకట్టకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నాము. సాంకేతిక పరిజ్ఞానం జోడించి సీసీ కెమెరాల ఏర్పాటు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100 , సైబర్ సెల్ , తదితరాలతో ప్రజలకు సేవలందిస్తున్నాము.

ఈ నేపథ్యంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు తెలిపేది ఒక్కటే..... పోలీసులు కూడా మీ కుటుంబంలో ఒకరిగా బావించండి. మీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్న పోలీసులుగా మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటాము. మా పై విశ్వాసం పెంచుకోండి. ప్రజా సేవయే మా పరమావదిగా, ప్రజలు ప్రశాంత జీవనం గడపటం మా సంకల్పం. ప్రజలందరూ ఏదైనా పండుగలు లేదా ఇతర శుభకార్యాక్రమాలు తమ కుటుంబ సభ్యులతో జరుపుకుంటుశీటే పోలిసులు మాత్రం తమ కుటుంబాలకు దూరంగా ప్రజలకు రక్షణ కల్పించడానికి, ప్రజల కోసం విధులు నిర్వహిస్తున్నారు. అహర్నిశలు కష్టపడుతున్నారు. కష్టాలలో ప్రజల వెంట ఉండి ఈ పోలీసు ఉద్యోగాన్ని మేము వరంగా భావిస్తున్నాము. దేశ రక్షణ, భద్రత కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమైనవి.

దేశవ్యాప్తంగా 2025-2026 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడి అన్ని పోలీసు విభాగాలకు సంబంధించిన 154 మంది పోలీసులు వారి ప్రాణాలను బలిదానం ఇచ్చారు. అందులో మన రాష్ట్రంలో కూడా ఒకరు ఉన్నారు. మన జిల్లాలో కూడా వివిధ కారణాలతో చనిపోయిన 12 మందిలో 10 మంది పోలీసులు, ఇద్దరు హోంగార్డులు ఉన్నారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పిస్తున్నాను. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు దైర్యంగా ముందుకు సాగాలని కోరుతున్నాము. రాబోవు రోజులో కూడా అమరవీరులను ఇలానే స్మరిస్తూ ముందుకు సాగుదాం...

**-- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రసంగం :**

అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీసుశాఖలోని కారుణ్య నియమకాలు దాదాపుగా పూర్తీ చేశాం. సమాజం కోసం అహర్శిశలు శ్రమించి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు చేస్తున్న పోలీసు కుటుంబాల శ్రేయస్సు ముఖ్యం. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు సేవలు కీలకం. పోలీసులు, జిల్లా యంత్రాంగం సమన్వయం చేసుకొని పనిచేసి రాబోయే ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలి. పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఎల్లవేళలా అండగా ఉంటాం. కారుణ్య నియమకాలు, ఇతర బెన్ఫిట్స్ ...ఇలా ఏదైనా పరిష్కారానికి కృషి చేస్తాం..

అనంతపురం రేంజ్ ఐజిపి, జిల్లా ఎస్పీలు మరియు ప్రముఖులు, అధికారులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

**-- అమర పోలీసులకు పేరు పేరునా నివాళులు:**

దేశ రక్షణ, భద్రత కోసం విధి నిర్వహణలో అశువులుబాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమైన దేశవ్యాప్తంగా 2025-2026 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడి 154 మంది పోలీసులు వారి ప్రాణాలను బలిదానం ఇచ్చారు. అందులో మన రాష్ట్రం లో ఒకరు ఉన్నారు. జిల్లాలో కూడా అనారోగ్యం, సహజ మరణం, తదితర కారణాలతో 10 మంది పోలీసులు, ఇద్దరు హోంగార్డులు చనిపోయారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పించారు. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు దైర్యంగా ముందుకు సాగాలని కోరారు. రాబోవు రోజులో కూడా అమరవీరులను ఇలానే స్మరిస్తూ ముందుకు సాగుదామని ఐజిపి, ఎస్పీలు పిలుపునిచ్చారు.

**పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది... అధైర్యపడకండి**

**-- పోలీసు అమర వీరుల కుటుంబాలకు చెక్కులు అందజేత:**

కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడకండి... మీకు అండగా పోలీసుశాఖ ఉంటుందని ఐ.జి.పి, ఎస్పీలు పోలీసు అమర వీరుల కుటుంబాలకు భరోసానిచ్చారు. పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా .... ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని ఐజిపి, ఎస్పీలు తెలియజేశారు. అనంతరం...గత ఏడాది సహజ మరణం పొందిన 10 మంది పోలీసు కుటుంబాలకు హోంగార్డుల కుటుంబాలకు మరియు విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు కలిపి మొత్తం రూ. 1.50 లక్షలను చెక్కుల రూపంలో ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయేష్ కుమార్ ,అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం(పరిపాలన), ఇలియాస్ బాషా (ఏ.ఆర్ ), అనంతపురం రూరల్ సబ్ డివిజన్ ఏఎస్పీ అశ్విన్ మణిదీప్ , అనంతపురం డీఎస్పీ పి.కరుణాకరరావు, డిపిఓ ఏ.ఓ రవిరాంనాయక్ , సి.ఐ లు క్రాంతి కుమార్ , వలీ బాషా, మురలీకృష్ణ, ఎస్పీ సీసి ఆంజనేయ ప్రసాద్ , ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, జిల్లి పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , డిపిఓ బి సూపరింటెండెంట్ ప్రసాద్ , పోలీసు అమరవీరుల కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

---

# స్థానిక ఎన్నికలలో టిడిపి హుషారు

**-ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు**

**ఎన్నికలలో విజయం సాధిస్తాం అంటున్న టిడిపి శ్రేణులు**

**ఆత్మకూరు అక్టోబర్ 21 మనం న్యూస్:** స్థానిక జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం మొదలు కావడంతో మండల టిడిపి నాయకులు హుషారు కనిపిస్తుంది మండలంలోని ఎంపీటీసీ స్థానాల గ్రామాల నుంచి అభ్యర్థులతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనందంతో మండల కేంద్రం కు చేరుకున్నారు పరిటాల సునీతమ్మ సోదరుడు ధర్మవరపు బాలాజీ మదిగుబ్బ మల్లికార్జున రెడ్డి సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గడిపూడి నారాయణస్వామి టిడిపి నాయకులు నామినేషన్ల కార్యక్రమాన్ని సందర్శించారు నామినేషన్లు వేయనున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులతో సమీక్షించారు అభ్యర్థులకు నామినేషన్ల దాఖలపై సలహాలు ఇస్తూ నామినేషన్ల ప్రక్రియని విజయవంతం గా పూర్తి చేయడానికి దిశా నిర్దేశం చేశారు మొదటిరోజు టిడిపి అభ్యర్థులు తోపుదుర్తి బి వరలక్ష్మి వేపచెర్ల హేమల నాయక్ గోవింద నాయకులు సింగంపల్లి గోవింద నాయక్ సనప పి పోతులయ్య ముట్టాల జి గీతా రాణి ఆత్మకూరు రెండు మాల మారెక్క లు నామినేషన్లు దాఖలు చేశారు టిడిపి పార్టీ శ్రేణులు అందరూ అభ్యర్థులకు అండగా నిలవాలని నాయకులు పిలుపునిచ్చారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించారు పార్టీ కేడర్లో ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి స్థానం టిడిపి పార్టీనే గెలిచేలా పాటుపడాలని పేర్కొన్నారు నామినేషన్ల ప్రక్రియను పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.















# ఇంటి పోరు తో టిడిపి ఉక్కిరిబిక్కిరి

**గుంతకల్లు, అక్టోబర్ 22 మనం న్యూస్ :** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పట్టణంలో 48 వార్డుల్లో అధిపత్యాన్ని కొనసాగిస్తామన్న ధీమా తో టిడిపి ముందు పోతున్న క్రమంలో ఇంటి పోరుతో టిడిపి ఉక్కిరి బిక్కిరి అవుతున్నది. 48 వార్డుల్లో కేవలం కొన్ని వార్డుల్లో తమకు సీటు కేటాయించలేదని అసమ్మతి వర్గం బయటికి వచ్చింది ఏకంగా విలేకరుల సమావేశంలో పెట్టి తాము ఇండిపెండెంట్గా బరిలో దిగుతామని వారు హెచ్చరికలు జారీ చేశారు. గుంతకల్లులో ఇప్పుడు కూడా ఇలాంటి పరిస్థితి రాలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇది ఇలాగే కొనసాగితే విపక్ష వై ఎస్ ఆర్ సి పి బలపడే అవకాశాలు నిండుగా ఉన్నాయి. అక్కడ ఇంతవరకు అసమ్మతి అనేది బయటకు రాలేదు. నిశ్శబ్దంగా 48 వార్డుల్లో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ అభ్యర్థులఎంపిక జరిగింది. మరి టిడిపిలో ఈ ఇంటి పోరు ను ఎలా పరిష్కరించాలో అని ఆలోచిస్తున్నారు. పోలింగ్ దగ్గరవుతున్న కొద్దీ అసమ్మతి వర్గాన్ని శాంతింపజేసే ప్రక్రియ లు చేపట్టకపోవడం వారి బుజ్జగించే ప్రయత్నం కూడా చేయకపోవడం పార్టీకి నష్టాన్ని కలిగించవచ్చేమో అన్న అనుమానాలు కూడా లేకపోలేదు. గత వారం రోజుల క్రితం తమ కుటుంబానికి చెందిన సీటు కేటాయింపు తృటిలో తప్పిపోయింది అన్న బాధతో పట్టణ టిడిపి




అధ్యక్షుడు గుణశేఖర్ విలేకరుల సమావేశం నిర్వహించి తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే అయితే అప్పటికప్పుడు అధిష్టానం ఆయన బుజ్జగించేందుకు జిల్లా అధ్యక్షుడి పరిస్థితిని గుంతకల్ పంపి ఆయన్ని బుజ్జగించి వైస్ చైర్మన్ పదవిని ఇస్తామని చెప్పడంతో గుణశేఖర్ తన రాజీనామాను ఉపసంహరించు కొన్నవిషయం తెలిసిందే .తాజాగా బుధవారం ఇద్దరు అసమ్మతి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు వారిలో ఆరో వార్డు టిడిపి నాయకుడు శేఖర్, మరో సీనియర్ టిడిపి నాయకుడు కేశప్ప, వీరు కూడా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. మరి ఈ ఇంటి పోరును ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే.

# ఎంపీటీసీ నామినేషన్ల తొలిరోజు.. వైఎస్సార్‌సీపీకి మూడు

**– మొత్తం 5 నామినేషన్లు.. టీడీపీ, జనసేనకు ఒక్కొక్కటి**

**నల్లచెరువు, అక్టోబర్ 21 మనం న్యూస్:** నల్లచెరువు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తొలిరోజు రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో వైఎస్సార్‌సీపీ తరఫున మూడు, తెలుగు దేశం పార్టీ తరఫున ఒకటి, జనసేన పార్టీ తరఫున ఒక నామినేషన్




నమోదయ్యాయి.ఓరవాయి ఎంపీటీసీ స్థానానికి ఒకటి,నల్లచెరువు–2 ఎంపీటీసీ స్థానానికి ఒకటి,తవలమర్రి ఎంపీటీసీ స్థానానికి మూడు నామినేషన్లు దాఖలయ్యాయి.తొలిరోజు నామినేషన్లలో వైఎస్సార్‌సీపీ మూడు నామినేషన్లతో ముందంజలో నిలవగా,టీడీపీ, జనసేన చెరో నామినేషన్‌తో బరిలోకి దిగాయి. ఇవి తొలిరోజు గణాంకాలు మాత్రమే కావడంతో రానున్న రోజుల్లో నామినేషన్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ప్రధాన పార్టీల నుంచి మరింత మంది అభ్యర్థులు రంగంలోకి దిగుతారా? నామినేషన్ల గడువు ముగిసే సమయానికి రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయన్నది ఆసక్తికరంగా మారింది.నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా స్థానిక పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో డి.ఎస్.పి శివ నారాయణ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు.స్థానికంగా అభ్యర్థుల ఎంపిక, పార్టీల బలాబలాలు, చివరి నిమిషంలో చోటుచేసుకునే పరిణామాలు ఎంపీటీసీ ఎన్నికల పోరును మరింత ఆసక్తికరంగా మార్చే అవకాశముంది.

# కౌన్సిలర్ టికెట్ ఇస్తామని మోసం చేశారు ఇండిపెండెంట్గా బరిలో దిగుతా శేఖర్

**గుంతకల్లు, అక్టోబర్ 22 మనం న్యూస్ :** పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాను ఎంతో ఖర్చు పెట్టాను రెండున్నర సంవత్సరాల నుంచి కౌన్సిలర్ టికెట్ వస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూశాను. కానీ తుదకు నన్ను తీవ్రంగా మోసం చేశారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆరో వార్డు టిడిపి నాయకుడు శేఖర్. బుధవారం తన వార్డులో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించా రూగత రెండున్నర సంవత్సరాలుగా పార్టీ నమ్ముకుని పనిచేస్తున్నారని అయితే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాకు కౌన్సిలర్ సీటు ఇస్తానని మభ్యపెడుతూ ఆయన సోదరులు నారాయణస్వామి బామ్మర్ది రమేష్ కు కౌన్సిలర్ సీటును ఇవ్వడం ఎంత వరకు న్యాయమని శేఖర్ పేర్కొన్నారు. తనకు కౌన్సిల్ సీటు ఇస్తానన్న నమ్మకంతోనే వార్డుల్లో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చానని అందులో వాటర్ ప్లాంట్ ను కూడా నెలకొల్పుతానని వార్డుల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చాను. కాగా గుమ్మనూరు నారాయణస్వామి బామ్మర్ది రమేష్ ఎప్పుడుకూడా వార్డుల్లో పర్యటించలేదని అలాంటి వ్యక్తికి సీటు కేటాయించడం ఎంతవరకు న్యాయమన్నారు. తాను ఎక్కడ ఆత్మహత్య



చేసుకుంటానని భయపడి తన భార్య గత రాత్రి ఆత్మహత్యకు పాల్పడిందని ఆసుపత్రిలో ఉండగా కనీసం ఒకరు కూడా చూడడానికి వారు రాలేదని ఇంత కఠినంగా ఉంటారనిఅనుకోలేదు ఆయన అన్నారు. తాను తన భార్య ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కాళ్లు పట్టుకొని వేడుకున్నామని అయినా ఆయన కనికరించలేదని అన్నారు. తాను చంద్రబాబు నాయుడు ఫోటో పెట్టుకుని కండువా వేసుకుని ఒంటరిగా ఇండిపెండెంట్గా బరిలో దిగుతానని పేర్కొన్నారు.

# ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యలనుపరిష్కరించండి...

**- ఎన్ఎంయు నాయకులు**

**కదిరి అర్బన్ అక్టోబర్ 21 మనంన్యూస్:** కదిరి ఆర్టీసీ డిపోలో



నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ కు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఆయన డిపో సందర్శన కోసం రావడంతో ఈడికి ఎన్ఎంయు నాయకులు డిపో మేనేజర్ ఛాంబర్ లో స్వాగతం పలికి అనంతరం కదిరి డిపోకుకొత్త బస్సులు తెప్పించాలని, బస్సుల సంఖ్య పెంచాలని, డిపోలోని ఖాళీలు భర్తీ చేయించాలని, ఎడిసి పదోన్నతులు చేపట్టాలని, టూల్స్, టైర్స్ తెప్పించాలని, ఉద్యోగుల విశ్రాంతి గదులలో అదనపు సౌకర్యములు ఏర్పాటు చేయాలని, ప్రయాణికులకు బస్టాండులో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రములో డిపో అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ బైరిశెట్టి, జోనల్ నాయకులు సురేంద్ర, రీజినల్ నాయకులు గంగన్న, సిబ్బంది లక్ష్మీనారాయణ, శేఖర్, రహంతుల్లా, రామయ్య, సుధాకర్, నరసింహయ్య, సలీం బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపిటిసి ఎన్నికలలో మాదే విజయం..

**- ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్..**

**సోమందేపల్లి టౌన్ అక్టోబర్ 21 మనం న్యూస్:** సోమందేపల్లిమండలంలో అన్ని ఎంపీటీసీ స్థానాలను అత్యధిక మెజార్టీతో గెలుస్తామని –ఐదవ ఎంపీటీసీ అభ్యర్థి, ఎంపీపీ అభ్యర్థి నీరగంటి చంద్ర శేఖర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఐదవ ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీరగంటి చంద్రశేఖర్ బుధవారం నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాలను అత్యధిక మెజార్టీతో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థులది విజయం అన్నారు.

# నేటి నుంచి ఎంపీటీసీ జడ్పీటీసీ నామినేషన్ దాఖలు



**ఎస్సై ప్రసాద్**

**శింగనమల అక్టోబర్ 21 మనం న్యూస్:** సింగనమల ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, నామినేషన్ల కేంద్రం పరిసరాల్లో 100 మీటర్ల పరిధిని నో–మెన్స్ జోన్‌గా ప్రకటించామన్నారు నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థితో పాటు కేవలం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందన్నారు. కేంద్రాల చుట్టూ సిసిటివి కెమెరాలు, వీడియోగ్రఫీతో పాటు అదనపు పోలీస్ బలగాలతో గట్టి నిఘా ఏర్పాటు శేషం అన్నారు. ర్యాలీలు, నియమ నిబంధనలు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నామినేషన్ వేయడానికి వచ్చే సమయంలో భారీ ర్యాలీలు చేయకూడదన్నారు . ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రజల భద్రత శాంతియుత ఎన్నికలే మా లక్ష్యం...

**–విబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**ఎస్ ఐ జి. మహేష్**



**కుందుర్పి అక్టోబర్ 21 మనం న్యూస్ :** స్థానిక జెడ్పిటిసి ,ఎంపిటిసి ఎన్నికల దృష్ట్యా ప్రజల భద్రత శాంతియుతత ఎన్నికలు నిర్వహించడమే మా లక్ష్యం అని కుందుర్పి మండల ఎస్ ఐ జి మహేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ ఆదేశాలును పాటించాలిని సూచించారు. ఎంపిటిసి అభ్యర్థితో అనుమతించబడిన ఇద్దరు సహాయకులు మాత్రమే అనుమతి కల్పిస్తామని చెప్పారు. అనుమతి లేని ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డప్పులు, మైకులు, బాణసంచా కార్యక్రమాలు చేపట్టడం నిషేధంని పేర్కొన్నారు. వాహనాలు నామినేషన్ కేంద్రం నుంచి 200 మీటర్లకు బయట పార్క్ చేయాలిని వివరించారు. కేంద్రం వద్ద గుమిగూడకండని 300 మీటర్ల పరిధిలో వర్తించే ఆంక్షలు పాటించాలిని చెప్పారు. తద్వారా పోలీసులు నిఘా, సిసి టివి ద్వారా పర్యవేక్షణ ఉంటుందని గుర్తు చేశారు. ఏన్నికల నియమ నిబంధనలును పోలీసులుకు సహకరించాలని కోరారు. బెదిరింపులు, ఘర్షణలు, విధులకు ఆటంకంపైన చట్టపరమైన చర్యలు తీసుకొంటామని మండల సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అధికారి హెచ్చరించారు.

# ఎమ్మెల్యే అమిలినేనిని కలసిన ఏకగ్రీవంగా ఎన్నికైన కౌన్సిలర్ అభ్యర్థి రేవతి

**- మున్సిపాలిటీలో 12వ వార్డు కౌన్సిలర్ ఏకగ్రీవం తో బోణి**

**కళ్యాణదుర్గం అక్టోబర్ 21 మనం న్యూస్** మున్సిపాలిటీలో 12వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన రేవతి వైసీపీ అభ్యర్థి ఏళ్ల సతీష్ తన నామినేషన్ విత్ డ్రా చేసుకోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైంది.దీంతో కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ బోణి కొట్టింది..ఏకగ్రీవంగా ఎన్నికైన రేవతి గారు ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



# తోలిరోజు ప్రశాంతంగా జడ్పిటిసి ఎంపిటిసి నామినేషన్లు

**శింగనమల అక్టోబర్ 21 మనం న్యూస్:** సింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తొలి రోజు ప్రశాంతంగా ఎంపీటీసీ జడ్పిటిసి నామినేషన్లు ఎన్నికలు జరిగినట్లు ఆరో ఓ ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలితమ్మ తెలిపారు సోదనపల్లి గ్రామపంచాయతీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీ నుండి ఎంపీటీసీ అభ్యర్థిగా జానుగొండ నారాయణమ్మ మరియు సలకం చెరువు గ్రామపంచాయతీ నుండి వైయస్సార్సీపి పార్టీ నుండి ఎంపీటీసీ అభ్యర్థిగా ముత్యాల అలివేలమ్మ మరియు వెస్ట్ నరసాపురం గ్రామపంచాయతీ నుండి వైఎస్ఆర్సిపి పార్టీ నుండి ఎంపీటీసీ అభ్యర్థిగా హరిజన వరకూటి తిరుపతయ్య వైయస్సార్సీపి పార్టీ నుండి మూడు నామినేషన్ దాఖలు అయినట్లు ఆర్వో ఐసిడిఎస్ సిడిపిఓ చల్లా లలితమ్మ ఏ ఈ ఆర్ ఓ ఎంపీడీవో భాస్కర్ తాసిల్దార్ పి శేషారెడ్డి తెలిపారు.







# ఆర్వో చేతిలోనే నామినేషన్ పత్రాలు చింపివేత.!

-గోరంట్లలో ఎన్నికల వేళ తీవ్ర ఉద్రిక్తత.. వైసీపీ అభ్యర్థి పత్రాలు లాక్కొని చించేసిన టీడీపీ నేత!
-పోలీసుల అడ్డంకులు దాటి ఆర్వో గదిలోకి.. సీసీ కెమెరాల్లో ఘటన నమోదు

**గోరంట్ల, అక్టోబర్ 21, మనం న్యూస్:** ఎన్నికల నామినేషన్ కేంద్రంలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. రిటర్నింగ్ అధికారి (ఆర్వో) చేతిలో ఉన్న వైసీపీ అభ్యర్థి నామినేషన్ పత్రాలను టీడీపీ నాయకుడు లాక్కొని చించివేసిన ఘటన గోరంట్లలో కలకలం రేపింది. పోలీసుల అడ్డంకులను దాటుకుని ఆర్వో గదిలోకి వెళ్లిన నాయకులు అధికారితో వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. ఈ ఘటన కలెక్టర్‌కు ప్రత్యక్ష ప్రసారంలో ఉన్న సీసీ కెమెరాల్లోనూ నమోదైనట్లు సమాచారం. గోరంట్ల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోని నామినేషన్ కేంద్రంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. మందలపల్లి ఎంపీటీసీ-1 స్థానానికి వైసీపీ అభ్యర్థిగా గిరిధర్‌రెడ్డి భార్య కృష్ణవేణి నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చారు. అయితే, ఆమెకు మద్దతుగా ప్రపోజర్‌గా వస్తున్న ఎంసీ నరసింహులుకు సంబంధించిన ఆధార్ కార్డుతో పాటు ఇతర పత్రాలను మార్గమధ్యంలో టీడీపీ నాయకుడి వాహన డ్రైవర్ అంజి లాక్కున్నారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నరసింహులును పోలీసులు నామినేషన్ కేంద్రానికి తీసుకొచ్చారు. అనంతరం అవసరమైన పత్రాలతో కృష్ణవేణి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆర్వో డాక్టర్ ప్రకాష్ గదిలోకి వెళ్లారు. ఇదే సమయంలో మందలపల్లికి చెందిన టీడీపీ నాయకుడు సుబ్బారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి నామినేషన్ వేయాలంటూ పోలీసు బారికేడ్లు దాటి కేంద్రం వద్దకు చేరుకున్నారు. ప్రధాన ద్వారం వద్ద విధుల్లో ఉన్న ఏఎస్ఐ నాగభూషణం, హెడ్ కానిస్టేబుల్ వరలక్ష్మి వారిని లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నా, వారు వెనక్కి తగ్గలేదని సమాచారం. తర్వాత అక్కడికి చేరుకున్న ఇన్‌స్పెక్టర్ అనుమతితో ఇద్దరు నాయకులు లోపలికి వెళ్లారు. అప్పటికే ఆర్వో డాక్టర్ ప్రకాష్ వైసీపీ అభ్యర్థి కృష్ణవేణి నామినేషన్ పత్రాలను పరిశీలిస్తున్నారు. నామినేషన్ స్వీకరణ సమయం ముగిసిందంటూ టీడీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆర్వోతో వాగ్వాదానికి దిగారు. అభ్యర్థి సాయంత్రం



4.30 గంటలకే కేంద్రానికి వచ్చారని, సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించే అవకాశం ఉందని ఆర్వో వివరించినట్లు తెలిసింది.
ఈ క్రమంలో సుబ్బారెడ్డి ఒక్కసారిగా ఆర్వో చేతిలో ఉన్న నామినేషన్ పత్రాలను లాక్కొని చించివేసినట్లు సమాచారం. పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ పత్రాలను చించి అక్కడే పడేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపినట్లు సమాచారం. ఘటనతో నామినేషన్ కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, ఆర్వో మరోసారి కొత్త నామినేషన్ పత్రాలను సిద్ధం చేయించి కృష్ణవేణి నుంచి నామినేషన్ స్వీకరించినట్లు తెలిసింది. ఎన్నికల ప్రక్రియ సాగుతున్న సమయంలోనే ఆర్వో సమక్షంలో నామినేషన్ పత్రాలు చించివేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై అధికారుల తదుపరి చర్యలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక భరోసా అందించిన పూర్వ పదో తరగతి మిత్రులు



**శింగనమల అక్టోబర్ 21 మనంన్యూస్:** సింగనమల: మండలానికి చెందిన రమణ అకాల మరణంతో ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు పదో తరగతి బ్యాచ్ స్నేహితులు ముందుకొచ్చారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో రమణ ఇద్దరు కుమార్తెల పేర్లపై ఒక్కొక్కరికి రూ.75,000 చొప్పున మొత్తం రూ.1,50,000లను పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. అనంతరం డిపాజిట్‌కు సంబంధించిన పాస్‌బుక్‌ను రమణ భార్యకు అందజేశారు. కష్టకాలంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి, ఆయన కుమార్తెల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా మిత్రులు చేసిన ఈ సహాయం పలువురికి ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో షేక్షావలి ఓబులేష్ నాయుడు, ఎర్రిస్వామి , రాజారెడ్డి, నాగేంద్ర, , నవీన్ కుమార్, నారాయణస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. స్నేహం అంటే సంతోషాల్లోనే కాదు.. కష్టకాలంలోనూ తోడుగా నిలవడం అని ఈ మిత్రులు నిరూపించారు.

# వైఎస్ ఆర్ సీపీ ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు



**కుందుర్పి అక్టోబర్ 21 మనంన్యూస్ :** మండలంలోని తూముకుంట, ఏనుముల దొడ్డి గ్రామాలలో వైఎస్ఆర్సిపి ఎంపిటిసి అభ్యర్థులుగా ఇద్దరు వేరు వేరుగా నామినేషన్ దాఖలును కుందుర్పి మండలం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎంపిడిఓ ఈ, లక్ష్మి శంకర్ కు అధికారికి ఎన్,బారతి తిమ్మరాజు పత్రాలును సమర్పించుకున్నారు. అదేవిధంగా ఏనుములదొడ్డి 2ఎంపిటిసి వైఎస్సార్ సీపీ అభ్యర్థి కె, ఆనంద్ కుమార్ తన నామినేషన్ దాఖలు పత్రాలను ఎన్నికల అధికారి, లక్ష్మీ శంకర్, రిటర్నింగ్ అధికారి కె నాగలింగేశ్వర్ రెడ్డి, లుకు అందజేశారు. తొలి రోజు నామినేషన్ దాఖలు ప్రక్రియ లో బాభంగా వైసిపి నుంచి రెండు ఎంపిటిసి అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసినట్లు ఎంపిడిఓ ఈ, లక్ష్మిశంకర్ విలేకరులకు సమాచారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైసిపి ఎంపిటిసి బసవరాజు ,మాజీ డీలర్ తిప్పేస్వామి, రాము, బాబు,ఏనుముల దొడ్డి బి.బొమ్మలింగ , తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నామినేషన్లు ఉపసంహరణ

**గుంతకల్లు, అక్టోబర్ 22 మనం న్యూస్ :** మున్సిపాలిటీలో బుధవారం నామినేషన్ లో ఉపసంహరణ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఇందులో చైర్మన్ టిడిపి నుంచి నలుగురు పోటీలో ఉండగా ముగ్గురు ఉపసంహరించుకున్నారు. ఇందులో టిడిపి నుంచి యశోద, వైసీపీ నుంచి ఇద్దరు పోటీలు ఉండగా ఒకరు ఉపసంహరించుకున్నారు వైఎస్ఆర్సిపి నుంచి వెంకటలక్ష్మి పోటీలో ఉన్నారు. బీఎస్పీ మద్దెల జామిని పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి దూదేకుల పరిధాబి పోటీలో ఉన్నారు. కాగా కౌన్సిలర్ అభ్యర్థులు టిడిపి నుంచి మొత్తం 116 మందిలో70 ఉపసంభరించుకున్నారు 46 మంది పోటీలో ఉన్నారు. వైయస్సార్సీపి నుంచి 85 మంది పోటీలో ఉండగా 40 ఉపసంహరించుకున్నారు. 45 మంది పోటీలో ఉన్నారు. సిపిఎం నుంచి 6 మంది పోటీలు ఉండగా ముగ్గురు ఉపసంహరించుకున్నారు ముగ్గురు పోటీలో ఉన్నారు. బిజెపి నుంచి ఎనిమిది మంది పోటీలో ఉండగా నలుగురు ఉపసంహరించుకున్నారు నలుగురు పోటీలో ఉన్నారు. జెఎస్పి నుంచి తొమ్మిది మంది పోటీలో ఉండగా ఇద్దరు కు సంబంధించిన వారు ఏడు మంది పోటీలో ఉన్నారు. ఏ ఏపీ నుంచి ఒకరు పోటీలో ఉన్నారు. సిపిఐ నుంచి ముగ్గురు పోటీలో ఉన్నారు. బిఎస్పి నుంచి నలుగురు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి నలుగురు పోటీలో ఉన్నారు. కాగా మొత్తం189 మంది పోటీలో ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన వైఎస్సార్‌సీపీ

- ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ భాషా.
- కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ బివిస్ మక్బుల్



**కదిరి అర్బన్ అక్టోబర్ 21 మనం న్యూస్:** రానున్న స్థానిక మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా సతీమణి అత్తార్ పర్వీన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కదిరి మాజీ శాసనసభ్యులు, అత్తార్ చాంద్ బాషా , కదిరి నియోజకవర్గ ఇన్చార్జ్ బిఎస్ మక్బుల్ అహ్మద్‌లు కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కదిరి మున్సిపాలిటీ ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి అత్తర్ పర్వీన్ తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను తమ ఓటును ఫ్యాను గుర్తుపై వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలు, పట్టణ అభివృద్ధి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ విధానాలను ప్రజలకు వివరించచాలని వారు తెలిపారు.
ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా 42, 25, 26, 32, వార్డు, లలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ముందుకు సాగుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో, మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కె.వి రమేష్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాయదుర్గం ఎన్నికల పరిశీలకులు డాక్టర్ బత్తల హరిప్రసాద్, వైసిపి రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి సాధాత్ అలీ ఖాన్ , శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీత్ రెడ్డి , వైసిపి రాష్ట్ర మున్సిపల్ వింగ్ కార్యదర్శి లింగాల కృపాకర్ రెడ్డి వైసిపి రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జైనుల్లా పట్టణ అధ్యక్షుడు బాబ్జాన్ 42 వార్డు అభ్యర్థి గోపాల్ రెడ్డి ,25 వార్డు అభ్యర్థి మన్సూర్, 26 వ వార్డ్ అభ్యర్థి కిష్టప్ప, 32వ వార్డ్ అభ్యర్థి శేగు తేజశ్రీ, వార్డు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దర్గా హొన్నూరులో రెండు ఎంపీటీసీ స్థానాలకు తెదేపా అభ్యర్థులు ఖరారు



**బొమ్మనహాళ్, అక్టోబరు 21 మనం న్యూస్:** మండలంలోని దర్గా హొన్నూరు గ్రామ పరిధిలో ఉన్న రెండు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ స్థానాలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఈ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. దర్గా హొన్నూరు మొదటి ఎంపీటీసీ స్థానానికి వి.ఎల్. దినేష్ బాబును, రెండో ఎంపీటీసీ స్థానానికి హెచ్. ఆనంద్‌ను అభ్యర్థులుగా ఎంపిక చేశారు. వీరిద్దరూ తెలుగుదేశం పార్టీ తరఫున నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అభ్యర్థుల పేర్లు ఖరారు కావడంతో స్థానికంగా రాజకీయ సందడి నెలకొంది. గ్రామ పరిధిలోని రెండు స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అభ్యర్థులు ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై దృష్టి సారించడం ఎన్నికల ప్రచారంలో కీలకంగా మారనుంది. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే వారు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్య విలువలను పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాలు సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.



# చేతికొచ్చిన చెరుకు పంట అగ్నికి ఆహుతి

- రైతుకు కన్నీటి కష్టాలు!
-పక్క పొలంలో పెట్టిన మంటలతో రూ.3 లక్షల నష్టం

**బొమ్మనహాళ్ అక్టోబర్ 21 మనం న్యూస్:** మండలంలోని దర్గా హొన్నూరు గ్రామానికి చెందిన రైతులు మోక శివలింగప్ప, మోక మోహనందప్ప సాగు చేసిన చెరుకు పంట అగ్నికి ఆహుతైంది. బుధవారం పక్క పొలంలో పెట్టిన మంటలు వ్యాపించడంతో చెరుకు పంట కాలిపోయింది. ఈ ఘటనలో సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఏడాది పాటు కష్టపడి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు కన్నీరుమున్నీరయ్యారు. మంటలు తమ పొలంలోని మొక్కజొన్న పంటకు కూడా వ్యాపించే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. అప్రమత్తమైన తాము బిందెలతో నీళ్లు తెచ్చి మంటలను అదుపు చేయడంతో మొక్కజొన్న పంటను కాపాడుకోగలిగామని వివరించారు.పంట నష్టంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు. తమకు న్యాయం చేయడంతో పాటు నష్టపోయిన పంటకు తగిన పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

Details of Nominations received in MPP, Kuderu

| Sl.No | Date | Name of Candidate | Caste | MPTC Name | Reserved for | Party applied for |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 21.10.2026 | Boya Pushpalatha W/o Putta Naresh, 3-126, Boya Street, Aravakuru (V) Kammuru (Post), Kuderu (M) | BC-A(BOYA) | Kammuru | BC | Telugu Desam Party |
| 2 | 21.10.2026 | Boya Pushpalatha W/o Putta Naresh, 3-126, Boya Street, Aravakuru (V) Kammuru (Post), Kuderu (M) | BC-A(BOYA) | Kammuru | BC | Telugu Desam Party |
| 3 | 21.10.2026 | Thummala Chandra Mohan, S/o T.Yerri Swamy, 2/134, Kuderu (V & M) | BC-B (Ediga) | Kuderu-I | UR | Independent |

## కూడేరులో తొలిరోజు ఎంపీటీసీ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్..

**కూడేరు అక్టోబర్ 21 (మనం న్యూస్)** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలో కమ్మూరు ఎంపీటీసీ అభ్యర్థులుగా తెలుగుదేశం పార్టీ నుండి అరవకూరు గ్రామానికి చెందిన బోయ పుష్పలత రెండు సెట్లు నామినేషన్ వేయడం జరిగింది, అలాగే కూడేరు ఇండిపెండెంట్ అభ్యర్థిగా తుమ్మల చంద్రమోహన్ (ఈడిగ) బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు సమర్పించినట్లు ఎన్నికల అధికారి, ఎస్ షాజియా బేగం, ఎంపీడీవో కుల్లాయి స్వామి విలేకరులకు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**నల్లచెరువు, అక్టోబర్ 21 మనం న్యూస్:** మండల పరిధిలోని దేవరెంటిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలేవాండ్లపల్లికి చెందిన కే. రమణారెడ్డి గాయపడ్డారు. స్కూటర్ అదుపుతప్పడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం అందించడంతో గాయపడిన రమణారెడ్డిని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఎస్సై మక్బూల్ భాష సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు మరమ్మతుల సమయంలో తారు డిబ్బలను తొలగించకుండా అలాగే వదిలేయడం వల్లే ప్రమాదం జరిగినట్లు ఎస్సై తెలిపారు.వాహన దారులు రాత్రి సమయాల్లో వాహనాలు జాగ్రత్తగా నడపాలని కోరారు.



## ఎన్నికల వేళ ఖాకీల నిఘా.. నామినేషన్ కేంద్రాలకు పటిష్ట భద్రత

**- జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్లకు పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు**

**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు..అనుమతి ఉన్నవారికే నామినేషన్ కేంద్రాల్లోకి ప్రవేశం**



**పుట్టపర్తి అక్టోబర్ 21, మనం న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. తొలిరోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగినట్లు జిల్లా పోలీసు శాఖ వెల్లడించింది. నామినేషన్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో పోలీసు బందోబస్తుతో పాటు బారికేడ్లు ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద అమలులో ఉన్న ఆంక్షలకు సహకరించాలని, అనుమతి ఉన్న వ్యక్తులు మాత్రమే లోపలికి ప్రవేశించాలని స్పష్టం చేశారు. కేంద్రాల వద్ద అనవసరంగా గుమిగూడటం, వాగ్వాదాలు, ఘర్షణలకు దిగడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా, రాజకీయ ఘర్షణలకు దిగినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు ప్రజలు, రాజకీయ నాయకులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జెడ్పీటీసీ నామినేషన్లపై అధికారుల నిఘా..

**- నామినేషన్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు..**

**- ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి**

**- అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయండి**



**కొత్తచెరువు, అక్టోబర్ 21, మనం న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులు స్పష్టం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు పి. అరుణ్‌బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బుధవారం కొత్తచెర్వు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని, నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ, నిబంధనలకు అనుగుణంగా నామినేషన్లను స్వీకరించాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పరిశీలకులు, జాయింట్ కలెక్టర్ సూచించారు.



## హిందూపురం టీడీపీ మున్సిపల్
# చైర్మన్ అభ్యర్థి పురిడి మంజుకు బీ-ఫామ్

**- చైర్మన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ఖరారు చేసిన తెలుగుదేశం పార్టీ**

**- మున్సిపల్ ఎన్నికల బరిలో మరింత వేడెక్కిన రాజకీయం**

**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 21.** హిందూపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఎంపికైన పురిడి మంజుకు బీ-ఫామ్ అందజేశారు. దీంతో టీడీపీ తరఫున మున్సిపల్ చైర్మన్ పదవికి పురిడి మంజు అభ్యర్థిత్వం అధికారికంగా ఖరారైంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేస్తూ ఎన్నికల బరిలోకి దిగుతున్నాయి. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ కూడా హిందూపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పురిడి మంజును ఎంపిక చేసి, పార్టీ అధికారిక బీ-ఫామ్‌ను అందజేసింది.

బీ-ఫామ్ అందజేతతో పురిడి మంజు టీడీపీ అధికారిక అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ఇప్పటికే మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టీడీపీ.. చైర్మన్ స్థానంతో పాటు కౌన్సిలర్ స్థానాల్లో విజయం సాధించేందుకు ఎన్నికల వ్యూహాలను సిద్ధం చేస్తోంది. అభ్యర్థుల ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, పార్టీ శ్రేణుల సమన్వయంపై నాయకత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. హిందూపురం రాజకీయంగా కీలకమైన ప్రాంతం కావడంతో మున్సిపల్ ఎన్నికలపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. వివిధ రాజకీయ పార్టీల నుంచి చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులు బరిలో నిలుస్తుండటంతో ఎన్నికల పోరు రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారవుతుండటంతో పట్టణంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కుతోంది. టీడీపీ తరఫున పురిడి మంజు అభ్యర్థిత్వం అధికారికంగా ఖరారు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంపై దృష్టి సారిస్తున్నారు. వార్డుల వారీగా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ఓటర్లను చేరుకునేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర స్థానిక సమస్యలు ఈ ఎన్నికల్లో ప్రధాన అంశాలుగా మారే అవకాశం ఉంది.

మరోవైపు ఇతర రాజకీయ పార్టీలు కూడా తమ అభ్యర్థులను అధికారికంగా ఖరారు చేస్తుండటంతో హిందూపురం మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం పోటీ రసవత్తరంగా మారుతోంది. బీ-ఫామ్‌ల అందజేత పూర్తవుతున్న నేపథ్యంలో ఇక నుంచి ప్రచారం మరింత ఊపందుకునే అవకాశం ఉంది. పురిడి మంజుకు బీ-ఫామ్ అందజేయడంతో హిందూపురం మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం టీడీపీ ఎన్నికల సమరానికి అధికారికంగా సిద్ధమైనట్లయింది. రానున్న రోజుల్లో ప్రచారం, రాజకీయ సమీకరణాలు ఏ విధంగా మారతాయన్నది ఆసక్తికరంగా మారింది.



# బలిజపల్లి ఎంపీటీసీ స్థానానికి టీడీపీ అభ్యర్థి రవీందర్ నాయక్ నామినేషన్

**నంబులపూలకుంట అక్టోబర్ 21: మనం న్యూస్ :** స్థానిక ఎన్నికల నేపథ్యంలో నంబులపూలకుంట మండల పరిధిలోని బలిజపల్లి ఎంపీటీసీ స్థానానికి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి రవీందర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మమ్మ, ఎంపీడీవో పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని పాటిస్తూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటానని తెలిపారు. బలిజపల్లి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయడానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు. నామినేషన్ కార్యక్రమం స్థానిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించబడింది.



## కొత్తపేట ఎంపీటీసీ అభ్యర్థిగా నాగేపల్లి సూర్య నారాయణ నామినేషన్ దాఖలు



**గుత్తి, అక్టోబర్ 21( మనం న్యూస్ ):** గుత్తి మండలం కొత్తపేట ఎంపీటీసీ అభ్యర్థిగా నాగేపల్లి సూర్య నారాయణ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి--పామిడి మండలాల ఇన్‌చార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ఆశీస్సులతో ఆయన నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా నాగేపల్లె సూర్య నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐవీఆర్ఎస్ కాల్స్‌కు స్పందించి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆదరణ, ఆశీస్సులు, సహకారమే తనకు కొండంత బలమని పేర్కొన్నారు.కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఐక్యంగా ముందుకు సాగి, తనకు అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు, ఈ కార్యక్రమం లో మాజీ స్టోర్ డీలర్ చంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్, లక్ష్మి నారాయణ, ప్రవీణ్,టీడీపీ లీడర్ సుధాకర్, శేఖర్, ఖన్నా, అంజి, రాము, వినయ్, మారుతీ,కళ్యాణ్, అదవి రాముడు, ప్రకాష్,బోయ రాముడు, మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూపురం చైర్‌పర్సన్ పీఠంపై వైసీపీ గురి

**- ఎన్నికల అధికారికి బీఫారం సమర్పించిన చైర్‌పర్సన్ అభ్యర్థి షాజియా**

**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 21.**

హిందూపురం పురపాలక సంఘ చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రక్రియలో మరో కీలక అడుగు వేసింది. వైసీపీ తరపున చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎంపికైన షాజియా బుధవారం ఎంజిఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఎన్నికల అధికారికి పార్టీ బీఫారాన్ని సమర్పించారు.



పార్టీ నాయకులు శివతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి షాజియా ప్రత్యేక కౌంటర్‌కు చేరుకున్నారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారికంగా అందించిన బీఫారాన్ని ఎన్నికల అధికారికి సమర్పించారు. దీంతో పార్టీ అధికారిక చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచేందుకు అవసరమైన ప్రక్రియలో మరో కీలక ఘట్టం పూర్తయింది. హిందూపురం మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ పీఠాన్ని కైవసం చేసుకోవడంపై దృష్టి సారించింది. ఇప్పటికే చైర్‌పర్సన్ అభ్యర్థిగా షాజియాను ప్రకటించిన పార్టీ నాయకత్వం, ఎన్నికల ప్రక్రియలో భాగంగా బీఫారం అందజేసింది. తాజాగా ఎన్నికల అధికారికి బీఫారం సమర్పించడంతో షాజియా అభ్యర్థిత్వానికి సంబంధించిన పార్టీ పరమైన ప్రక్రియ పూర్తయింది.

ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో మంచి ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ అభ్యర్థి షాజియాతో పాటు కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.

## ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణ...

**- తొలిరోజు 21 నామినేషన్లు దాఖలు**
**- వైఎస్సార్‌సీపీ నుంచి 19, జనసేన, టీడీపీ నుంచి ఒక్కొక్కటి**



**ధర్మవరం అక్టోబర్ 21 మనం న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో రెండో విడత స్థానిక ఎన్నికల నిర్వహణలో భాగంగా తొలిరోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. మొత్తం 21 నామినేషన్లు స్వీకరించినట్లు రిటర్నింగ్ అధికారి లక్ష్మ నాయక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేష్ తెలిపారు.తొలిరోజు స్వీకరించిన నామినేషన్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 19, జనసేన పార్టీ నుంచి ఒకటి, తెలుగుదేశం పార్టీ నుంచి ఒక నామినేషన్ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల నుంచి నామినేషన్లను నిబంధనల ప్రకారం స్వీకరిస్తున్నారు.ఈ నెల 23వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని రిటర్నింగ్ అధికారి లక్ష్మ నాయక్ తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోగా తమ నామినేషన్లను సమర్పించాలని అధికారులు సూచించారు.

# కూటమి అభ్యర్థికి ఓటు వేస్తే.. అవినీతికి అనుమతిచ్చినట్లే



**- మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**
**మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో కలిసి వైసీపీ నేతల ప్రెస్‌మీట్**

**అనంతపురం, అక్టోబర్ 21 : మనం న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేస్తే.. ప్రజలు అవినీతికి అనుమతిచ్చినట్లేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ గౌడ్‌ను గెలిపించాలని కోరారు. బుధవారం వైఎస్ఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానంతోపాటు 60 డివిజన్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, మరో రెండు డివిజన్లలో సీపీఐ అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అందరినీ ఆశీర్వదించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురంలో దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు పెట్రేగిపోయాయన్నారు. 2019 నుంచి 2024 వరకు జిల్లా కేంద్రమైన అనంతపురం నగరం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేదని తెలిపారు. ఈ రెండున్నరేళ్లలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు అన్నీ సవ్యంగానే జరిగాయని, నామినేషన్ల ఉపసంహరణ తర్వాత వైసీపీ అభ్యర్థులకు బెదిరింపులు మొదలయ్యాయని తెలిపారు. ఎన్నికల్లో ప్రచారం చేస్తే.. దాడులు చేస్తామని, కేసులు నమోదు చేయిస్తామని మధ్యవర్తుల ద్వారా కూడా బెదిరింపులకు దిగుతున్నారన్నారు. గత ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తెస్తే.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంటే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చంద్రబాబు హామీనిచ్చారని గుర్తు చేశారు. అప్పట్లోనే చంద్రబాబు అధికారంలోకి వస్తే.. చంద్రముఖి నిద్రలేచినట్లేనని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని, ఈ విషయం రెండున్నరేళ్లలోనే ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. సంక్షేమ పథకాలకు ఎగనామం పెట్టి, ప్రచార ఆర్భాటానికే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా.. అనేకచోట్ల దాడులు, దౌర్జన్యాలు చేశారని, ఉమ్మడి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కూడా నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్రవ్యాప్తంగా 19 చోట్ల నామినేషన్ల స్వీకరణకు సమయం ఇవ్వడం కూటమి ప్రభుత్వానికి చెంపదెబ్బ వంటిదని తెలిపారు. అనంతపురం అభివృద్ధి చెందాలంటే యువకుడైన రమేష్ గౌడ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా కార్పొరేటర్ అభ్యర్థులుగా తమ పార్టీ ఎక్కువ శాతం యువతకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు.

**-- ఐక్యమత్యంగా అనంత కార్పొరేషన్‌ను గెలుచుకుంటాం**

పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. ఎక్కడికక్కడ పోలీసులు అధికార పార్టీ నాయకులకు సహకరించారని తెలిపారు. ఈ ప్రభుత్వ అరాచక విధానాలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఇప్పుడు ఎవరైతే చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించారో వారందరినీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయస్థానం ముందు నిలబెడతామన్నారు. వైసీపీ నేతలు అందరూ ఐక్యంగా, కలిసిమెలిసి అనంతపురం నగర మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తోపాటు 62 డివిజన్లలో పార్టీ అభ్యర్థులు, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**-- బెదిరింపుల రికార్డులున్నాయి..**

ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో నామినేషన్ల పర్వంలో కూటమి ప్రభుత్వం దాష్టీకంగా ప్రవర్తించిందన్నారు. పోలీసులను ముందుపెట్టి నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. గుత్తి మునిసిపాలిటీలో కూడా నామినేషన్లు వేయకుండా అరాచకం సృష్టించారన్నారు. ప్రస్తుతం ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్లు కూడా వేయకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. మండలస్థాయిలో నాయకులను బెదిరిస్తున్నారని, ఇందుకు సంబంధించిన రికార్డులను తాము అధికారులకు అందజేస్తామన్నారు. ఎన్నికల కమీషన్ దీనిని తీవ్రంగా పరిగణించాలని కోరారు. ప్రజలు ఈ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

**-- "మన అనంతపురంను మనం కాపాడుకుందాం.."**

వైసీపీ నగర మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో 2014 నుంచి 2019 వరకు మదు ముక్కలాటలా పాలన సాగిందన్నారు. అభివృద్ధికి ప్రజలను దూరం చేశారని దుయ్యబట్టారు. 2019 నుంచి 2014 వరకు ప్రతి గుమ్మం వద్దకు సంక్షేమ పథకాలను తీసుకెళ్లామని తెలిపారు. అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో 50 డివిజన్లలో 1200 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రతి డివిజన్‌లోనూ మౌలిక సదుపాయాలు కల్పించినట్లు గుర్తు చేశారు. వరదలు, కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో అనంత వెంకటరామిరెడ్డితోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలిచారన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గడిచిన రెండున్నరేళ్లలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. తోపుడుబండి వ్యాపారి నుంచి పెద్ద వ్యాపారి వరకు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. నగర ప్రజలకు ప్రశాంతత కరువైందని చెప్పారు. ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**-- రమేష్ గౌడ్‌ను గెలిపించండి :**

వైసీపీ సీనియర్ నాయకులు చవ్వా రాజశేఖరరెడ్డి, మహాలక్ష్మీ శ్రీనివాస్, మహ్మద్ వసీం, నదీం అహ్మద్, వైటీ శివారెడ్డి, కోగటం విజయభాస్కరరెడ్డి, మీసాల రంగన్న, కాగజ్‌ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ.. సౌమ్యుడు, మృదుస్వభావి అయిన రమేష్ గౌడ్‌ను అనంతపురం మేయర్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. తప్పకుండా కార్పొరేషన్‌లో మేజార్టీ స్థానాలతోపాటు కార్పొరేటర్ల సీట్లను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నాయకులంతా కలిసికట్టుగా ప్రచారం నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అనంతపురం కార్పొరేషన్‌ను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. కూటమి నాయకుల బెదిరింపులు, దౌర్జన్యాలకు ఎవరూ భయపడద్దని తెలిపారు. అనంతపురం నగరాన్ని అందరం కలిసికట్టుగా ప్రశాంతంగా ఉంచుకుందామని పేర్కొన్నారు.

## జెడ్పీటీసీ అభ్యర్థిగా అనురాధమ్మ నామినేషన్ దాఖలు



**నంబుల పూలకుంట అక్టోబర్ 21 మనం న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా: దశమి సందర్భంగా పెడబల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి ముసల్ రెడ్డి గారి అనురాధమ్మ ఈరోజు శ్రీ సత్యసాయి జిల్లా జెడ్పీ కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.అనురాధమ్మ నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలుసుకున్న మండల కేంద్ర పరిధిలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ప్రజా సేవకుడు ప్రజల మనిషి హరీష్ రెడ్డి, పుల్లారెడ్డి, భారతీ రెడ్డి, రంగారెడ్డి, రాఘవరెడ్డి, భయ్యా రెడ్డి, విశ్వ రెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు జడ్పీటీసీ సై పంతం మీకా మాకా ఇరు పార్టీల అభ్యర్థుల షురూ

- కూడేరు జడ్పిటిసి బీసీకి రిజర్వుడు కేటాయింపు..





**కూడేరు అక్టోబర్ 21 (మనం న్యూస్)** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం,జడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లను ఖరారు చేసి విడుదల చేసిన నేపథ్యంలో మండల జడ్పీటీసీ స్థానం ఎవరికి దక్కుతుందనే అంశం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటిమి అభ్యర్థిగా మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి (బిసి బోయ), అలాగే వైయస్సార్ పార్టీ అభ్యర్థిగా కడదరకుంట గ్రామానికి చెందిన కురుబ రామచంద్ర( మాజీ మండల కన్వీనర్,) ఇరు రాజకీయం పార్టీ నాయకులు జడ్పిటిసి అభ్యర్థులుగా పోటీ చేయడంతో కూడేరు మండల రాజకీయం ఓటర్లు నాడి ఎలా ఉంటుందో అని ఆసక్తిగా రాజకీయ నాయకుల్లో అలజడి మొదలైనది. బోయ కురబ కులాలకు సంబంధించిన నాయకులు పోటీలు పాల్గొంటున్నారుఈ స్థానం కోసం ఎవరికి అవకాశం కల్పిస్తారనే దానిపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న నాయకుల ఎంపీటీసీ అభ్యర్థుల గాను అధికార కూటిమి నాయకులు, ఇటు వైయస్సార్ పార్టీ నాయకుల కుటుంబాల్లోని మహిళలకు అవకాశం లభిస్తుందా ఎన్నికల్లో గెలుపు అవకాశాలు కీలకంగా మారనున్నాయి. మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో మహిళా నాయకత్వానికి ప్రాధాన్యత లభించనుండటంతో ఆశావహ కుటుంబాల్లో రాజకీయ సందడి మొదలైంది.

## 5 ఎంపీటీసీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్లు



**గుడిబండ అక్టోబర్ 21 (మనం న్యూస్)** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నుంచి ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు చేపట్టారు. మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ తరపున 5 ఎంపీటీసీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలోని మందలపల్లి నుంచి సనావుల్లా ,గుణేమోరు భాగల్, ముబారక్ భాషా ముత్తుకూరు, గిరిజమ్మ గుడిబండ, ఎంపీటీసీ 1 నుంచి లక్ష్మీదేవి కొంకల్లు, నుంచి మహాలింగప్ప కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి జయ కుమార్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గుడిబండ ఎస్సై రమేష్ బాబు తన సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## సి కె పల్లి లో ఎన్నికల సందడి

- నామినేషన్ వేసిన మాడెం సూరి



**చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 21 మనం న్యూస్ :** స్థానిక ఎన్నికల నేపథ్యంలో చెన్నేకొత్తపల్లి 1వ ఎంపీటీసీ అభ్యర్థి స్థానానికి టిడిపి నాయకుడు మాడెం సూర్యనారాయణ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఇందుకు సంబంధించిన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ కు అందజేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సందడి మధ్య నామినేషన్లు వేయటం జరిగింది.

## మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ అభ్యర్థుల ఉపసంహరణ

**కదిరి అర్బన్ అక్టోబర్ 21 మనం న్యూస్:** కదిరి మున్సిపాలిటీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోటీ చేసిన టిడిపి పార్టీకి చెందిన నీలగిరి తప్పం షేక్ సమీరా షేక్ ముగింతాజ్ ముగ్గురు అభ్యర్థులు వైసిపి కి చెందిన ఇద్దరు అభ్యర్థులు అత్తర్ అలియా అంజుమ్ షేక్ సు రీయా భాను బిజెపికి చెందిన కేతే గిరిజమ్మ చైర్మన్ అభ్యర్థులుగా పోటీ చేసిన అభ్యర్థులు బుధవారం 6 మంది మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులు అదేవిధంగా బిజెపి నుండి 5 మంది టిడిపి నుండి 19 వైసీపీ నుండి 19 జన సేన నుండి 2 కాంగ్రెస్ నుండి 1 ఇండిపెండెంట్ 27 మొత్తం 73 మంది కౌన్సిలర్ అభ్యర్థులుపోటీ నుండి ఉపసంహరణ చేసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# మున్సిపాలిటీలో జోరుగా టీడీపీ ఎన్నికల ప్రచారం

**-కూటగుళ్ల 1, 2, 44వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే**

**- పాల్గొన్న కూటమి చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియాభాను**





**కదిరి, అక్టోబర్21మనంన్యూస్:** కదిరి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కదిరి పట్టణంలోని కూటగుళ్ల 1, 2, 44వ వార్డుల్లో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, మున్సిపల్ కూటమి చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భాను ఎన్నికల ప్రచారంలో బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వైసీపీ మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎమ్మెల్యేగా ప్రజల మద్దతుతో గెలిచిన నాయకులు, ప్రస్తుతం ప్రతిపక్షం తరఫున రాజకీయాలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ముఖ్యమని, ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలకంటే ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధి పనులే కీలకమని పేర్కొన్నారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా అభ్యర్థుల పనితీరును పరిశీలించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కదిరి పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కూటమి చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భాను గారు మాట్లాడుతూ, కూటగుళ్ల 1, 2, 44వ వార్డుల ప్రజల మద్దతుతో పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కదిరి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## రసవత్తర పోరుకు రంగం సిద్ధం

**- మరుట్ల టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా 'నల్లబోతుల ఉమాదేవి'కి గ్రీన్ సిగ్నల్**



**కూడేరు అక్టోబర్ 21 (మనం న్యూస్)** మండల పరిధిలోని మరుట్ల ఎంపీటీసీ స్థానానికి ఆఖరి వరకు చర్చలు జరిగిన అనంతరం ఎరుకుల ఉమాదేవికి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థిగా ఖరారైంది ఇందులో భాగంగా పయ్యావుల ఆశీస్సులతో గెలిపే లక్ష్యంగా బరిలోకి దిగబోతున్నారు

**మరుట్లలో మొదలైన ఎన్నికల సందడి! మరుట్ల:**

స్థానిక సంస్థల ఎన్నికల సమరం ముంచుకొస్తున్న వేళ మరుట్ల రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మరుట్ల ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎరుకల ఉమాదేవి పేరు ఖరారైంది. పార్టీ అధిష్ఠానంతో పాటు, నియోజకవర్గ ముఖ్య నేత, మంత్రి పయ్యావుల కేశవ్ ఆమె అభ్యర్థిత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మరుట్ల పోరు ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

**పయ్యావుల ఆశీస్సులతో విజయమే లక్ష్యం**

సీనియర్ నాయకులు, మంత్రి పయ్యావుల కేశవ్ ఆశీస్సులు, పూర్తి మద్దతుతో నల్లబోతుల ఉమాదేవి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. నియోజకవర్గంలో పయ్యావుల ఉన్నతమైన నాయకత్వం, ఆయన అందిస్తున్న ప్రజాదరణే తమకు ప్రధాన బలమని ఉమాదేవి అనుచరులు, టీడీపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, మరుట్ల స్థానంలో సైకిల్ జెండాను ఎగురవేయడమే ఏకైక లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు.

**రంగంలోకి క్యాడర్.. ఊపందుకున్న ప్రచారం**

ఉమాదేవి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో మరుట్ల గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పార్టీ కార్యకర్తలు, ముఖ్యాంశాల నాయకులు ఇప్పటికే సమరశంఖం పూరించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను, పయ్యావుల కేశవ్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించేందుకు ప్రణాళికలు రూపొందించారు.

**గెలుపే పరమావధిగా అడుగులు**

మరుట్ల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నల్లబోతుల ఉమాదేవి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పయ్యావుల కేశవ్ గారి మార్గదర్శకత్వంలో, పార్టీ క్యాడర్ అందరినీ కలుపుకుంటూ భారీ మెజారిటీతో విజయం సాధించడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. 26

## జడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికల ప్రచారంలో డా. బత్తల హరిప్రసాద్

**కదిరి, అక్టోబర్21మనంన్యూస్:-** కదిరి నియోజకవర్గ నందు కదిరి రూరల్ మండలం వైసిపి జడ్పీటీసీ. అభ్యర్థి అయిన ఎటువంటి, వజ్ర భాస్కర్ రెడ్డి సతీమణి,రోహిణి కి మరియు ఎంపిటిసి. అభ్యర్థి, డాక్టర్ భర్త లహరి శాంతమ్మ ,కి, మద్దతుగా జరగబోయే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటేసి వేయించి గెలిపించవలసిందిగా , డా. బత్తల హరిప్రసాద్,వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఎస్ ఈ సీ రాయదుర్గం పరిశీలకులు బుధవారం అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కదిరి రూరల్ మండలం వైసిపి మండల కన్వీనర్ మణికంఠ నాయక్, రాజు నాయక్, అది, అంజి ,కుమ్మర బాబు, జ్యోతి, జ్యోతి కుమార్, నగేష్, తిరుపాలు నాయక్, శ్రీకాంత్, కిరణ్, వైసిపి కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్యకర్తల సందడి నడుమ నామినేషన్ దాఖలు

**- నామినేషన్ వేసిన ఎంపిటిసి అభ్యర్థి దండు ఓబులేసు**



**చెన్నేకొత్తపల్లి ,అక్టోబర్ 21 మనం న్యూస్ :** స్థానిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని నాగసముద్రం గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ స్థానానికి అభ్యర్థిగా టిడిపి సీనియర్ నాయకుడు దండు ఓబులేసు కు మద్దతుగా స్థానిక కార్యకర్తలు, ప్రజలు బుధవారం నామినేషన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేశారు. నాగసముద్రము ఎంపీటీసీ స్థానానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణకు నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీగా టిడిపి నాయకులు, కార్యకర్తలు విచ్చేసి దండు ఓబులేసు నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.

## 30వ వార్డులో టీడీపీ ప్రచారం జోరు



**ధర్మవరం అక్టోబర్ 21 మనం న్యూస్:** శ్రీ లక్ష్మి చెన్నకేశవపురంలో టైలర్ గోపాల్, లోమాడ శ్యామల ఆధ్వర్యంలో ప్రచారం30వ వార్డు పరిధిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవపురంలో టీడీపీ ప్రచారం కొనసాగుతోంది. టైలర్ గోపాల్, లోమాడ శ్యామల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వార్డులోని ప్రజలను కలుస్తూ పార్టీ కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.స్థానికంగా టీడీపీ ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# ఎమ్మెల్యే అమిలినేని సమక్షంలో వైసీపీ వీడి టీడీపీలో చేరిన 14 కుటుంబాలు



**కళ్యాణదుర్గం అక్టోబర్ 21 మనం న్యూస్ :** మున్సిపాలిటీలో ఎన్నికల వేల వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది ఆపార్టీకి చెందిన దొడగట్ట వైసీపీ నాయకులు, కార్యకర్తలు నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పట్టణ అధ్యక్షుడు మాదినేని మురళి, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో 14 కుటుంబాలు ముద్దుల వెంకటేష్, తులశమ్మా, నరసింహులు, గంగాధర, లాలెప్ప, భరత్, వంశీ, కళ్యాణ్, మంజు, అహ్మద్, పాండు, రమేష్, అంజి, తిమ్మారాజులు పసుపు కండువాలు కప్పుకుని సాధరంగా తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది.

# ధర్మతేజ సమక్షంలో టీడీపీలోకి భారీ చేరికలు

– బ్రహ్మసముద్రం మండలం మాముదూరు గ్రామంలో వైసీపీకి దెబ్బ అదుర్స్ కదా

**కళ్యాణదుర్గం అక్టోబర్ 21 మనం న్యూస్ :** బ్రహ్మసముద్రం, మాముదూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పాలవెంకటాపురం పంచాయతీ మామదూరు గ్రామానికి చెందిన నాలుగు ముఖ్యమైన వైకాపా కుటుంబాలు నేడు తెలుగుదేశం పార్టీలో చేరాయి. బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పాలబండ్ల శ్రీరాములు మరియు స్థానిక మండల నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో, మామదూరు గ్రామానికి చెందిన కృష్ణమూర్తి, తిప్పేస్వామి, ప్రకాష్, ప్రసాద్ తమ కుటుంబాలతో కలిసి వైకాపాను వీడారు. టిడిపి యువనేత దేవినేని ధర్మతేజ సమక్షంలో వీరంతా పసుపు కండువాలు కప్పుకుని అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. దేవినేని ధర్మతేజ మరియు పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి మరియు మండల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని చెప్పారు. వైకాపా ప్రజావ్యతిరేక విధానాల వల్లే ప్రజలు, కార్యకర్తలు టిడిపి వైపు చూస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ వన్ ఇంచార్జ్ వన్నూరు స్వామి ఫీల్డ్ అసిస్టెంట్ రామచంద్ర మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా వజ్ర భాస్కర్ రెడ్డి భార్య రోహిణి నామినేషన్

వైసీపీ మండలాల నేతలు సమన్వయంతో పనిచేయాలి



**కదిరి, అక్టోబర్21మనంన్యూస్:**-వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి ,జిల్లా పార్టీ అధ్యక్షురాలు, శ్రీ సత్యసాయి జిల్లాలోని కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బియస్. మక్బుల్ మద్దతు, సహకారంతో జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో ముందుకు సాగుతున్నా కసిరెడ్డి ఫ్యామిలీ. నేడు పుట్టపర్తి జిల్లా పరిషత్ కార్యాలయంలో అధికారుల సమక్షంలో జెడ్పీటీసీ అభ్యర్థిగా కసిరెడ్డి వజ్ర భాస్కర్ రెడ్డి సతీమణి కె. రోహిణి నామినేషన్ బుధవారం దాఖలు చేశారు. అలాగే కసిరెడ్డి వజ్ర భాస్కర్ రెడ్డి తరఫున అడ్వకేట్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకటరామిరెడ్డి నామినేషన్ పత్రాలను సమర్పించారు. పార్టీ నాయకత్వం అందిస్తున్న మార్గదర్శకత్వం, నాయకులు మరియు కార్యకర్తల మద్దతుతో ప్రజాసేవకు అంకితమై ముందుకు సాగుతున్నాం. ప్రజల ఆశీస్సులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తాము.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

– ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు దాఖలు చేసుకోవాలి

– రాయదుర్గం గ్రామీణ సీఐ కె. వెంకటరమణ, ఎస్సై నభిరసూల్ హెచ్చరిక



**బొమ్మనహాల్ అక్టోబర్ 21 మనం న్యూస్,** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు నామినేషన్ల దాఖలు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని రాయదుర్గం గ్రామీణ సీఐ కె. వెంకటరమణ, మండల ఎస్సై నభిరసూల్ సూచించారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.నామినేషన్ల దాఖలు సందర్భంగా పోలీసు సిబ్బందితో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల నిబంధనల్లో భాగంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో అభ్యర్థితో పాటు అనుమతించిన వ్యక్తి మాత్రమే ఉండాలని, మిగిలిన వారు నిర్ణీత దూరం పాటించాలని స్పష్టం చేశారు. ఐదుగురికి మించి గుంపులుగా ఏర్పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, నిబంధనలు ఉల్లంఘించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు, వారి అనుచరులు పోలీసులకు సహకరిస్తూ సంయమనం పాటించాలని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా, ఎలాంటి వివాదాలకు తావులేకుండా నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ కె. వెంకటరమణ, ఎస్సై నభిరసూల్ విజ్ఞప్తి చేశారు.

# కూటమిలో సీట్ల చిచ్చు.. బెదిరింపుల ఆరోపణలతో కలకలం!

– జనసేన నాయకులను టీడీపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపణలు..

– తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇరువర్గాల వాగ్వాదం.. పోలీసుల జోక్యం





**గోరంట్ల, అక్టోబర్ 21, మనం న్యూస్:** కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వివాదం గోరంట్లలో కలకలం రేపింది. ఎన్నికల వేళ టీడీపీ, జనసేన నాయకుల మధ్య నెలకొన్న విభేదాలు బహిర్గతమయ్యాయి. మందలపల్లి ఎంపీటీసీ స్థానం కేటాయింపు విషయంలో సయోధ్య కుదరకపోవడంతో పాటు, జనసేన నాయకులను కొందరు టీడీపీ నాయకులు బెదిరిస్తున్నారన్న ఆరోపణలు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. మందలపల్లి ఎంపీటీసీ సంబంధించిన నామినేషన్ పత్రాల కోసం జనసేనకు చెందిన అభ్యర్థి తహసీల్దార్ కార్యాలయానికి రావడంతో ఇరువర్గాల నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే సీట్ల కేటాయింపుల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో అసంతృప్తిగా ఉన్న జనసేన నాయకులు, తమ పార్టీ అభ్యర్థిత్వం విషయంలో టీడీపీ నాయకుల వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. జనసేన నాయకులను కొందరు టీడీపీ నేతలు బెదిరిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో వాతావరణం వేడెక్కింది. ఇరువర్గాల మధ్య వాగ్వాదం కొనసాగుతుండటంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకున్నారు. కార్యాలయం వద్ద ఉద్రిక్తత పెరగకుండా నాయకులను అక్కడి నుంచి పంపించివేశారు. దీంతో కొంతసేపు నెలకొన్న వివాదం సద్దుమణిగింది.

# ఎన్‌ఓసీలకు బ్రేక్.. కలెక్టర్‌కు మాజీ ఎంపీ ఫిర్యాదు..

– ఫోన్‌లు స్విచ్ ఆఫ్.. నామినేషన్లకు అధికారుల కొర్రీలు.!

-- ఫిర్యాదుతో దిగొచ్చిన అధికారులు.. మధ్యాహ్నానికి ఎన్‌ఓసీల జారీ!

**గోరంట్ల, అక్టోబర్ 21, మనం న్యూస్:** ఎన్నికల వేళ నామినేషన్ల దాఖలాకు అవసరమైన ఎన్‌ఓసీల జారీలో జాప్యం వివాదానికి దారితీసింది. పంచాయతీ అధికారులు ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేసుకుని అందుబాటులోకి రాకపోవడంపై మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. గోరంట్ల మండలం వెంకటరమణపల్లి సహా పలు పంచాయతీల్లో నామినేషన్ పత్రాలకు జత చేయాల్సిన నో డ్యూస్ సర్టిఫికెట్లు (ఎన్‌ఓసీలు) ఇచ్చేందుకు అధికారులు అందుబాటులో లేరని నిమ్మల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటి పన్ను బకాయిలు లేవని ధ్రువీకరించే ఎన్‌ఓసీ కోసం ప్రయత్నించినా వెంకటరమణపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారికే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారితో మాట్లాడి, ఎన్నికల సమయంలో విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నిమ్మల కిష్టప్ప వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలోగా ఎన్‌ఓసీలు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ జోక్యంతో అందుబాటులోకి వచ్చిన సంబంధిత పంచాయతీ అధికారులు మధ్యాహ్నం నామినేషన్ పత్రాలకు జత చేసుకునేందుకు ఎన్‌ఓసీలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో నామినేషన్ల దాఖలాలో నెలకొన్న ఇబ్బందులకు తెరపడింది.

# మున్సిపల్ సమరంలో కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థిగా అమానుల్లా

– బీ-ఫామ్ అందజేత.. ఎన్నికల బరిలో అభ్యర్థిత్వం ఖరారు



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 21:** హిందూపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు అమానుల్లా అభ్యర్థిత్వం ఖరారైంది. పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఆయనకు బీ-ఫామ్ అందజేశారు. మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అమానుల్లాను బరిలోకి దింపింది. ఇప్పటికే వివిధ పార్టీల అభ్యర్థులు ఎన్నికల పోరుకు సిద్ధమవుతుండగా, కాంగ్రెస్ కూడా తన చైర్మన్ అభ్యర్థిని అధికారికంగా ఖరారు చేయడంతో హిందూపురం రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. అమానుల్లాకు బీ-ఫామ్ అందజేయడంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంపై మరింత దృష్టి సారించనుంది. మున్సిపల్ చైర్మన్ పీఠమే లక్ష్యంగా ప్రధాన పార్టీలు బరిలో నిలుస్తుండటంతో రానున్న రోజుల్లో హిందూపురంలో ఎన్నికల పోరు మరింత ఉత్కంఠగా మారనుంది.

# ప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ

- జోరుగా నామినేషన్లు మొదలుపెట్టిన వైఎస్ఆర్సిపి
- మొదటి రోజే ఏడు నామినేషన్లు దాఖలు వైసిపి
- కూటమి అభ్యర్థులు రెండు నామినేషన్ల దాఖలు
- అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ సుబ్బరాయుడు, ఎస్సై ఆంజనేయులు గట్టి బందోబస్తు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 21, మనం న్యూస్:** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని మండల అధికారులు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. మండలంలో ఎంపీటీసీ స్థానాలకు మొదటిరోజు వైఎస్ఆర్సిపి ఎక్కువ శాతం నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు చెన్నంపల్లి నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా సుబ్బలక్ష్మి నామినేషన్ దయ్యాలకుంటపల్లి నుంచి వైస్సార్సీపీ అభ్యర్థి వాణిశ్రీ నామినేషన్ కొర్రపాడు నుంచి వైస్సార్సీపీ అభ్యర్థి కుల్లాయమ్మ నామినేషన్ దండువారిపల్లి నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా రామయ్య నామినేషన్ బుక్కరాయసముద్రం-6 నుంచి వైస్సార్సీపీ అభ్యర్థి గా మీచీ విజయ్ సాయి నాథ్ రెడ్డి నామినేషన్ బి..కొత్త పల్లి నుంచి వైస్సార్సీపీ అభ్యర్థి గా టి. శృతి నామినేషన్ బి. కొత్తపల్లి నుంచి టీడీపీ అభ్యర్థిగా శ్వేత నామినేషన్ దండువారిపల్లి నుంచి టీడీపీ అభ్యర్థిగా నాగలింగ నామినేషన్లు వేశారని అధికారులు తెలియజేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా మొదటి రోజు నామినేషన్ల పర్వం కొనసాగిందని వెల్లడించారు.

